

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

సాగునీటి ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. నేను చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై - యుద్ధభేరి ప్రచార కార్యక్రమం అధికారపార్టీ వెన్నులో వణుకు పుట్టించింది. కాబట్టే నాపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారు. ప్రజా సమస్యలపై పోరాట పంథా వీడొద్దు.. అక్రమ కేసులు నన్ను ఏం చేయలేవు. న్యాయం మనవైపు ఉంది. ధైర్యంగా పోరాటం చేయండి. - నారా చంద్రబాబునాయుడు


ఎంసెట్ 3వ విడత కౌన్సిలింగ్ తక్షణం నిర్వహించాలి: ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి లేఖ 3

భువనేశ్వరి ప్రజల్లోకి వస్తున్నారనగానే.. ముఖ్యమంత్రికి, మంత్రులకు మతి చలించింది: పీతల సుజాత 6

అధినేత కోసం అలుపెరగని పోరు! 7


## సుప్రీంకోర్ట్‌లో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు వచ్చే నెల్లోనే!

### నేడు ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై విచారణ

న్యూఢిల్లీ, చైతన్యరథం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై శుక్రవారం తీర్పు వస్తుందని అందరూ ఆశించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్ట్‌లో నాలుగు రోజుల పాటు హోరాహోరిగా వాదనలు సాగాయి. వాదనలు ముగియడంతో ఈనెల 17వ తేదీన తీర్పును రిజర్వ్ చేశారు. ఈనెల 20వ తేదీన అంటే ఈరోజున తీర్పు వస్తుందని టిడిపి నేతలు, కార్యకర్తలు, ప్రజలందరూ భావించారు. కానీ సుప్రీంకోర్టులో శుక్రవారం కాజ్ లిస్ట్‌లో క్వాష్ పిటిషన్‌పై తీర్పు లిస్ట్ కాలేదు. అయితే శనివారం నుండి సుప్రీంకోర్ట్‌కు సెలవులు ప్రారంభమౌతున్నాయి. శని, ఆదివారాలు వారంతపు సెలవులు కాగా సోమవారం నుండి 29వ తేదీ వరకు దసరా సెలువలు ఉన్నాయి. దీంతో ఇక క్వాష్ పిటిషన్‌పై తీర్పు వచ్చే నెలలోనే ఉంటుందని న్యాయనిపుణులు అంటున్నారు. అయితే అంతా భావించినట్లు శుక్రవారం

- మిగతా 3లో..

# జైల్లో నా భద్రతపై అనుమానాలున్నాయి

## ఏసీబీ కోర్టు జడ్జికి తెలిపిన చంద్రబాబు

- లిఖితపూర్వకంగా పంపించాలని సూచించిన జడ్జి
- రిమాండ్ నవంబర్ 1 వరకు పొడిగింపు
- మూడు లీగల్ ములాఖత్‌లకు అనుమతించాలని చంద్రబాబు న్యాయవాదుల పిటిషన్



విజయవాడ చైతన్యరథం: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో తన భద్రతపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అనుమానాలు వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టయి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబు రిమాండ్ గురువారంతో ముగియనుండడంతో పోలీసులు ఆయనను వర్చువల్ గా విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏసీబీ జడ్జితో చంద్రబాబు మాట్లాడుతూ

- మిగతా 3లో..

స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేసిన హైకోర్టు 3

# రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనపై స్వతంత్ర విచారణ

## ఎన్‌హెచ్ఆర్‌సి ఛైర్‌పర్సన్‌ను కోరిన టీడీపీ ఎంపీ కనకమేడల

- కక్షపూరితంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు అక్రమ అరెస్ట్
- జైల్లోనూ ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం
- చంద్రబాబును జైలుకు పంపుతామని ముందునుంచే చెప్తున్న వైసీపీ నేతలు
- నిరసనలపై చట్టవ్యతిరేక నిషేధాజ్ఞలు, అక్రమ అరెస్టులు, మీడియాపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధం
- ఎన్నికల అవసరాల కోసం పౌరులపై నిఘా, వారి వ్యక్తిగత డేటా సేకరణ
- ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మహిళలను లక్ష్యంగా చేసుకుని దాడులు



2

## రాష్ట్రంలో కరువు విలయతాండవం.. పట్టించుకోని సీఎం జగన్: మర్రెడ్డి



4

## వెన్ను విరిచి వీల్ ఛైర్ ఇచ్చిన విధంగా జగన్ పాలన: కొల్లు



- చేతివృత్తుల వారికి సొంత కాళ్లపై నిలబడే ఉపాధి ఎక్కడ?
- సంక్షేమ పథకాలు రద్దు చేసి చేదోడుతో చిల్లరివ్వడం దగా చేయడమే

5

## మరోసారి విద్యుత్ బాదుడుకు రంగం సిద్ధం: బొండా

- యూనిట్‌పై రూ. 1.15 అదనపు భారం, రాష్ట్ర ప్రజలకు జగన్ దసరా కానుక అని మండిపాటు
- ఇప్పటికే ట్రూఅప్ ఛార్జీల పేరుతో ఈఆర్‌సీ ముందు రూ.7,200 కోట్ల మేర ప్రతిపాదనలు
- నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి వివిధ రూపాల్లో రాష్ట్ర ప్రజలపై మోపిన విద్యుత్ భారం రూ.64,388 కోట్లు
- జగన్ రెడ్డి అంతులేని అవినీతికి అంతిమంగా రాష్ట్రం బలి
- ఇప్పటికే 8 సార్లు విద్యుత్ ఛార్జీల పెంపు
- విద్యుత్ డిస్కంలకు జగన్ రెడ్డి పెట్టిన బకాయిలు రూ.34,776 కోట్లు



5

## తమ్ముడి ద్వారా రెట్టింపు దోపిడీకి పన్నాగం: ఆనంద్‌బాబు

- రూ.40వేల కోట్లు దోచుకున్నా తీరని ఇసుకాసురుడి ధనదాహం..
- గతంలో జేపీ సంస్థ మాదిరే.. ఇప్పుడు తెరముందుకు ఢిల్లీ కంపెనీ
- తెర వెనక మొత్తం తమ్ముడు అనిల్‌రెడ్డి చక్రం తిప్పేలా జగన్ కొత్త ఇసుక పాలసీ



4

# జైల్లో నా భద్రతపై అనుమానాలున్నాయి

## ఏసీబీ కోర్టు జడ్జితో చెప్పిన చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి..)



రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో తన భద్రతపై అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో భద్రత విషయంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా లిఖితపూర్వకంగా అందించాలని ఆయనకు కోర్టు సూచించింది. వాటిని వివరిస్తూ జైలు నుంచి లేఖ రాయాలని జడ్జి చెప్పారు. ఆ లేఖను తనకు అందజేయాలని జైలు అధికారులను ఆదేశించారు. ఇలాఉంటే స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు రిమాండ్ ను ఏసీబీ కోర్టు మరోసారి పొడిగించింది. రిమాండ్ ను నవంబర్ 1 వరకు పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో దాఖలైన పిటిషన్ల నేపథ్యం లో జడ్జి స్పందించారు. చంద్రబాబు ఆరోగ్యంపై అధికారులను ఆరా తీశారు. ఆయన మెడికల్ రిపోర్టులు కోర్టుకు అందజేయాలని ఆదేశించారు. చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించడంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

### లీగల్ ములాఖత్‌లు రోజుకు మూడు సార్లు ఇవ్వాలి

రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుతో లీగల్ ములాఖత్‌లు రోజుకు మూడు సార్లకు పెంచాలని ఆయన తరపు న్యాయవాదులు గురువారం విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చంద్రబాబు లీగల్ ములాఖత్‌లను ఇటీవల జైలు అధికారులు రెండు నుంచి ఒకటికి కుదించిన విషయం తెలిసిందే. దీంతో ములాఖత్‌లు పెంచాలని కోరుతూ టీడీపీ అధినేత న్యాయవాదులు ఏసీబీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టైన చంద్రబాబు రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో ఉన్నారు. లీగల్ ములాఖత్‌లు రోజుకు మూడుసార్లు ఇవ్వాలని న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వివిధ పిటిషన్లపై చంద్రబాబుతో మాట్లాడటానికి తమకు అవకాశం ఇవ్వాలన్నారు. న్యాయపరమైన అంశాల మీద చర్చించేందుకు చంద్రబాబుతో కలిసేందుకు జైలు అధికారులు అంగీకరించడం లేదని తెలిపారు. ములాఖత్ ఇవ్వకుండా జైలు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. చంద్రబాబు లాయర్ల లీగల్ ములాఖత్‌పై పరిశీలించి నిర్ణయం తీసుకుంటానని న్యాయమూర్తి తెలిపారు.

## స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను

# వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేసిన హైకోర్టు

### బాబు లాయర్ల విన్నపం పట్ల సానుకూలంగా స్పందించిన హైకోర్టు

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ వెకేషన్ బెంచ్‌కు బదిలీ అయింది. బెయిల్ పిటిషన్‌పై విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. వాదనల అనంతరం చంద్రబాబు తరపు న్యాయవాదుల అభ్యర్థనకు హైకోర్టు అంగీకరించింది. దీంతో బెయిల్ పిటిషన్‌పై దసరా సెలవుల్లో హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేపట్టనుంది. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది.




చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును ఆయన తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోరారు. ఈ కేసులో ఇతర నిందితులు బెయిల్‌పై ఉన్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. గడిచిన 40 రోజులుగా దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరారు. చంద్రబాబు ఆరోగ్యంపై తాజా పరిస్థితి తెలుసుకునేందుకు మధ్యాహ్నం వరకు సమయం ఇవ్వాలని కోర్టును ఏఏజీ కోరారు. మధ్యాహ్నం మరోసారి వాదనలు విన్న ధర్మాసనం... విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై హైకోర్టులో ఐఏ పిటిషన్ దాఖలైంది. ఐఏ పిటిషన్‌పైనా విచారణను వెకేషన్ బెంచ్ చేపడుతుందని జడ్జి తెలిపారు. వెంటనే చంద్రబాబు ఆరోగ్య నివేదికను వెకేషన్ బెంచ్‌కు ఇవ్వాలని రాజమహేంద్రవరం జైలు అధికారులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## సిక్సర్‌తో కోహ్లీ సెంచరీ.. బంగ్లాదేశ్‌పై భారత్ విజయం

### కోహ్లీ ఖాతాలో 48వ సెంచరీ

పూణె: వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో భాగంగా పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో గురువారం జరిగిన మ్యాచ్‌లో రోహిత్ సేన 7 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం సాధించి ప్రపంచకప్‌లో తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 257 పరుగుల విజయ లక్ష్యాన్ని భారత్ మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 41.3 ఓవర్లలోనే చేరుకుంది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం కంటే కూడా అభిమానులను ఆనందానికి గురిచేసిన విషయం కింగ్ కోహ్లీ సెంచరీ. భారత్ విజయానికి రెండు పరుగులు.. విరాట్ సెంచరీకి మూడు పరుగులు అవసరమైన వేళ.. నాసుమ్ అహ్మద్ వేసిన 42వ ఓవర్ మూడో బంతిని స్టాండ్స్‌లోకి తరలించి జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా తన ఖాతాలో సెంచరీ వేసుకున్నాడు. విరాట్ కోహ్లీకి వన్డేల్లో ఇది 48వ సెంచరీ. బంగ్లాదేశ్‌కు వరుసగా ఇది మూడో పరాజయం కాగా.. ఇండియాకు ఇది వరుసగా నాలుగో చేజింగ్ విజయం. 48 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రోహిత్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ మరోమారు నిలకడైన ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. 97 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయ శతకం (103) నమోదు చేశాడు. శుభమన్ గిల్ (53) అర్ధ సెంచరీ పూర్తిచేసుకోగా, శ్రేయాస్ అయ్యర్ 19, కేఎల్ రాహుల్ 34 పరుగులు చేశాడు.

## సుప్రీంకోర్ట్‌లో చంద్రబాబు

### క్వాష్ పిటిషన్‌పై తీర్పు వచ్చే నెల్లోనే!

(మొదటి పేజీ తరువాయి..)

తీర్పు వస్తుందనుకుంటే ఈరోజు లిస్ట్ కాకపోవడం వలన ప్రజలందరిలో ఆశ్చర్యం, ఆందోళన కనిపిస్తోంది. కాగా ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్ట్‌లో విచారణ జరగనుంది. జస్టిస్ అనిరుద్ బోస్, జస్టిస్ బేలా త్రివేది బెంచ్ ముందుకు తొమ్మిది నెంబర్ ఐటెమ్‌గా లిస్ట్ అయ్యింది. ఇప్పటికే రెండుసార్లు ఈ కేసులో విచారణ జరిగింది. ఈనెల 12వ తేదీన ముందస్తు బెయిల్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు చంద్రబాబు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా విజ్ఞప్తి మేరకు శుక్రవారం వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. మళ్లీ 17వ తేదీన విచారణ జరగ్గా 20వ తేదీకి వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఈ రోజు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగనుంది.

# ఎంసెట్ 3వ విడత కౌన్సిలింగ్ తక్షణం నిర్వహించాలి

## ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి లేఖ

అమరావతి: రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఎంసెట్ 3వ విడత కౌన్సిలింగ్ నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రికి రామగోపాల్ రెడ్డి ఒక లేఖ రాశారు. రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్ ప్రవేశాలకు గాను ఏటా లక్షలాదిమంది విద్యార్థులు ఎంసెట్ ప్రవేశ పరీక్ష రాస్తుంటారని ప్రత్యేకంగా గుర్తు చేయనక్కర్లేదు. అయితే ఇప్పటివరకు ప్రతి సంవత్సరం 3 విడతలుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తుండగా, ఈ ఏడాది అర్ధాంతరంగా 2 విడతలకే కౌన్సిలింగ్ పరిమితం చేయడం బాధాకరం. తమకు నచ్చిన కళాశాలలో, ఎంచుకున్న కోర్సులో సీటు కోసం వేలాది మంది విద్యార్థులు మూడవ విడత కౌన్సిలింగ్ వరకు ప్రయత్నించి, తమకు



ఆసక్తి కలిగిన రంగం వైపు అడుగులు వేస్తారు. కానీ విద్యార్థులు ఆశలపై నీళ్ళు చల్లుతూ, 3వ విడత కౌన్సిలింగ్ రద్దుచేసి, స్పాట్ అడ్మిషన్లకు మాత్రమే అనుమతిస్తామని చెప్పడం బాధాకరం. ఇది కేవలం కళాశాలల యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చేది తప్ప, విద్యార్థులకు కాదు. దీనిపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, ఉన్నత విద్యామండలి కమిషన్ చైర్మన్ సైతం మరో విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చి తప్పడం దురదృష్టకరం. దీంతో మనస్తాపం చెంది, ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలకు ప్రయత్నించడం సామాజిక మాధ్యమాలు, మీడియా ద్వారా మీ దృష్టికి వచ్చే ఉంటుందని భావిస్తున్నాను. జాతి నిర్మాణంలో భావి భారత పౌరులుగా భాగం కావలసినవారు, ఇలా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగా అర్ధాంతంగా తనువులు చాలించడం రాష్ట్రానికి, దేశానికి శ్రేయస్కరం కాదు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, వీలైనంత త్వరగా మూడో విడత కౌన్సిలింగ్ నిర్వహించేలా తేదీలు ప్రకటించి, వెంటనే ప్రక్రియ పూర్తి చేయాల్సిందిగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తరపున కోరుతున్నానని లేఖలో రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.









# రూ.40వేల కోట్లు దోచుకున్నా తీరని ఇసుకాసురుడి ధనదాహం..

## తమ్ముడి ద్వారా రెట్టింపు దోపిడీకి పన్నాగం: ఆనంద్‌బాబు

- గతంలో జేపీ సంస్థ మాదిరే.. ఇప్పుడు తెరముందుకు ఢిల్లీ కంపెనీ
- తెర వెనక మొత్తం తమ్ముడు అనిల్‌రెడ్డి చక్రం తిప్పేలా జగన్ కొత్త ఇసుక పాలసీ
- గతంలో మూడంచెల వ్యవస్థ.. ఇప్పుడు సింగిల్ విండో పాలసీతో నేరుగా తాడేపల్లికే మొత్తం దోపిడీ సొమ్ము
- నవంబర్ 15 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఇసుక విధానం
- ఇసుక దోపిడీని చంద్రబాబు ప్రజల ముందు ఉంచాడన్న అక్కసుతోనే, అన్యాయంగా ఆయన్ను జైలుకు పంపిన జగన్

అమరావతి: రాష్ట్రంలో ఇసుక మాఫియా కొత్త అవతారం ఎత్తుతోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. నాలుగున్నరేళ్లుగా ఇసుక తవ్వకాల్లో 40వేల కోట్ల రూపాయల మేర దోపిడీ చేసినా ఇసుకాసురుడు జగన్‌రెడ్డి ధనదాహం తీరలేదన్నారు. అధికారాంతంలో తమ్ముడి ద్వారా ఇసుకలో రెట్టింపు దోపిడీకి జగన్‌రెడ్డి రంగం సిద్ధం చేశాడని ఆనంద్ బాబు ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం 2021 వరకు ఎలాంటి పాలసీలు లేకుండా ఇసుక అమ్మకాలతో వేల కోట్ల రూపాయలు దోచేసిందన్నారు. తర్వాత కొత్త పాలసీ పేరుతో ముఖ్యమంత్రి తన బినామీ సంస్థ జేపీ వెంచర్స్‌కు ఏపీలోని ఇసుక రీచ్‌లను గంపగుత్తగా అప్పగించాడని,జేపీ వెంచర్స్, స్థానిక వైసీపీ నేతలు, తాడేపల్లి ప్యాలెస్ అనే మూడంచెల వ్యవస్థ, ఇసుక రీచ్‌ల రూపురేఖలు మారిపోయేలా అడ్డగోలుగా తవ్వకాలు సాగించిందన్నారు.

నాలుగున్నరేళ్లుగా వైసీపీ నేతలు, మంత్రులు, ముఖ్యమంత్రి సాగించిన విచ్చలవిడి ఇసుక తవ్వకాలు, అడ్డగోలు అమ్మకాలతో 40లక్షలకు పైగా భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడితే, దాదాపు 130మందికి పైగా కార్మికులు పనిలేక ఆకలి బాధతో మరణించారు. ఏపీలో జరిగే ఇసుక తవ్వకాలతో పర్యావరణానికి తీవ్రనష్టం కలుగుతోందని కొందరు పర్యావరణ ప్రేమికులు ఎన్జీటీలో ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో జరిగే ఇసుక తవ్వకాలు వెంటనే ఆపేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఎన్జీటీ సైతం ఆదేశించింది. చిత్తూరు జిల్లాలోని అరణియార్ నదిలో జరిగే ఇసుక తవ్వకాలపై తొలుత కన్నెర్రచేసిన ఎన్జీటీ, తరువాత రాష్ట్రం మొత్తం ఇసుక తవ్వకాలు ఆపాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్జీటీ ఆదేశాలను సమర్థించిందని ఆనంద్‌బాబు తెలిపారు.

### మే నెలలోనే జేపీ సంస్థ కాంట్రాక్ట్ ముగిస్తే నేటికీ తవ్వకాలు ఎలా సాగుతున్నాయి?

జేపీ వెంచర్స్‌కు ఏపీ ప్రభుత్వం అప్పగించిన ఇసుక తవ్వకాల కాంట్రాక్ట్ కాలపరిమితి 2023 మే 13తో ముగిసింది. అనాటినుంచి రీచ్‌ల్లో ఇసుక తవ్వకాలు ఎవరు చేస్తు న్నారు? ఆగస్ట్ నెలలో టీడీపీ చేపట్టిన ఇసుక సత్యాగ్రహంలో కూడా ఇదే విషయంపై ప్రశ్నించి స్థానిక వీఆర్వో నుంచి కలెక్టర్ వరకు అధికారులు అందరినీ ప్రశ్నించాం. జేపీ సంస్థకు, ఇసుక తవ్వకాలకు ప్రస్తుతం ఎలాంటిసంబంధం లేకపోయినా కూడా నేటికీ ఆ సంస్థ బిల్లులనే చూపిస్తున్నారు. జేపీ సంస్థ గతంలో టర్న్ కీ అనే సంస్థకు సబ్ లీజ్ ఇచ్చింది. టర్న్ కీ సంస్థ జీఎస్టీ చెల్లింపులు ఎగ్గొట్టడంతో, జేపీ సంస్థ జీఎస్టీ లైసెన్స్ రద్దుచేశారు. ఈ అంశంపై కూడా టీడీపీ అధికారుల్ని ప్రశ్నించింది. మైనింగ్ శాఖ ఎండీ టీడీపీ నేతల్ని చూసి ఒక సందర్భంలో సమాధానం చెప్పలేక పారిపోయాడు. టీడీపీ నేతలు ప్రశ్నించడానికి వెళ్తే సిక్ లీవ్ లోఉన్నానని తప్పించుకున్న మైనింగ్ శాఖ ఎండీ వెంకటరెడ్డి, తరువాతి రోజు మంత్రిపెద్దిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశానికి హాజరై టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని నమ్మబలికాడని ఆనంద్ బాబు విమర్శించారు.

### అధికారాంతంలో మరింత దోచేయాలనే పన్నాగం

అధికారాంతానికి వచ్చాక ఇప్పటివరకు ఇసుక దోపిడీలో కొనసాగిన మూడంచెల వ్యవస్థ స్థానంలో జగన్ సర్కార్ సింగిల్ విండో పాలసీ తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. రీచ్‌లలో జరిగే తవ్వకాలద్వారా నేరుగా తాడేపల్లికే సొమ్ము చేరేలా జగన్ సింగిల్ విండో పాలసీకి శ్రీకారం చుట్టాడు. మధ్యలో ఎటువంటి కాంట్రాక్ట్ సంస్థలు, వైసీపీనేతలు, మంత్రుల ప్రమేయం లేకుండా నేరుగా తనకే రావాల్సిన సుంకం వచ్చేలా చేయడమే జగన్ రెడ్డి తీసుకురాబోతున్న కొత్త సింగిల్ విండో పాలసీ. దీనిలో భాగంగా రాష్ట్రంలోని ఇసుక తవ్వకాలకు గుట్టుగా టెండర్లు పిలిచిన జగన్ సర్కార్, నవంబర్ 15 నుంచి కొత్త సంస్థ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. గతంలో జేపీ కంపెనీ మాదిరే ఇప్పుడు ఢిల్లీ కంపెనీని తెరపైకి తెచ్చిన జగన్, పైకి ఢిల్లీ కంపెనీ పేరు చెబుతూ తన తమ్ముడైన అనిల్ రెడ్డి కనుసన్నల్లోనే మొత్తం ఇసుక వ్యాపారం జరిగేలా పథక రచన చేశాడు. తమ్ముడికే రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లన్నింటినీ అప్పగిస్తే, ఇక మధ్యలో ఒక్క రూపాయికూడా ఎవరికీ పోకుండా మొత్తం తాడేపల్లి ఖజానాకే చేరుతుందనేది జగన్ దుర్మార్గపు ఆలోచన. మే నెలలో జేపీ సంస్థ కాంట్రాక్ట్ ముగిసినా, అక్టోబర్‌లో కూడా నేటికీ ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలోని గుండిమెడ, కొల్లిపర రీచ్‌ల్లో కొండల్ని తలపించేలా ఇసుక కుప్పలు కనిపిస్తున్నాయి. మాతో వస్తే ఆ కొండల్ని వైసీపీ వాళ్లకు, ముఖ్యమంత్రికి చూపిస్తాం. కోర్టులు చీవాట్లు పెట్టినా, తవ్వకాలు ఆపాలని ఎన్జీటీ హెచ్చరించినా ముఖ్యమంత్రి తన ఇసుకదోపిడీని ఆపలేదు. తన దోపిడీకోసం జగన్ రెడ్డి ఎన్జీటీ ఆదేశాలపై సుప్రీం కోర్టుకు వెళ్తే, దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఎన్జీటీ ఆదేశాలనే సమర్థించింది. ఇసుకాసురుడు జగన్ రెడ్డి దోపిడీకి కొందరు కలెక్టర్లే సహకరిస్తున్నారు. వాటాలు తీసుకుంటూ, వారి పరిధిలోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం 5 వేల క్యూబిక్ మీటర్ల వరకు అనుమతిస్తున్నామంటూ అడ్డగోలుగా ఇసుక తవ్వకాలకు సహాయ సహకారాలందిస్తున్నారు. వాస్తవంగా 5వేల క్యూబిక్ మీటర్ల తవ్వకాలు అనేవి ప్రభుత్వ అవసరాల కోసం చేపట్టవచ్చనే నిబంధనల్లో భాగం. బుసకను కూడా ఇసుకగా తవ్వేస్తున్నా కలెక్టర్లు చోద్యం చూస్తున్నారు. సింగిల్ విండో పాలసీలో భాగంగా రీచ్‌ల్లో ఇసుక ఎంతకు అమ్మాలి.. బయట ఎంతకు అమ్మాలి.. ఏ ఏ ప్రాంతాల్లో ఎంత అమ్మాలనే మార్గదర్శకాలు కూడా జగన్ రెడ్డి ఇప్పటికే రూపొందించారు. నవంబర్ నుంచి కొత్త ఇసుక పాలసీ అలియాస్ తమ్ముడు అనిల్ రెడ్డి పాలసీ రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. చంద్రబాబు జైల్లో ఉన్నంత మాత్రాన జగన్ రెడ్డి దోపిడీని, దుర్మార్గాలను టీడీపీ ప్రశ్నించకుండా వదిలిపెట్టదు. జగన్ రెడ్డి సాగిస్తున్న ప్రతిదోపిడీని ఆధారాలతో సహా ప్రజలకు తెలియచేసి, వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టేలా వారిని చైతన్య వంతుల్ని చేస్తామని ఆనంద్ బాబు స్పష్టం చేశారు.



### ఇసుకదోపిడీని బయటపెట్టారన్న అక్కసుతోనే జగన్ కక్షకట్టి చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపాడు

నేటికీ ఇసుకాసురుడు జగన్‌రెడ్డి,తన ఇసుక దోపిడీని ఆపలేదు.ముఖ్యమంత్రి,వైసీపీ నేతల ఇసుక దోపిడీని ఆధారాలతో సహా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజలకు వాస్తవాలు తెలియచేశారు. తన ఇసుక దోపిడీని చంద్రబాబు ప్రజలకు తెలియచేశాడన్న అక్కసుతోనే జగన్‌రెడ్డి ఆయన్ని అన్యాయంగా జైలుకు పంపాడు. ఇసుక సత్యాగ్రహం పేరుతో టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు చేసింది.టీడీపీ ధర్నాలను జగన్‌రెడ్డి పోలీసుల సాయంతో అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఇసుక దోపిడీపైఆధారాలతో ప్రజలకు అర్థమయ్యేలా చంద్రబాబునాయుడు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడం, టీడీపీ శ్రేణుల పోరాటంతో ఇసుకాసురుడు జగన్‌రెడ్డి ఇసుకలో రూ.40వేల కోట్లు దోచేశాడని ప్రజలకు అర్థమైంది. సహజ వనరు అయిన ఇసుకను తన దోపిడీవనరుగా ముఖ్యమంత్రి ఎలా మార్చుకున్నాడో, దానితో పాటు మట్టి, గ్రావెల్, ఇతర ప్రకృతి సంపదను ఎలా దోచేస్తున్నాడో కూడా తెలుగుదేశం పార్టీ ప్రజలకు తెలియచేసిందని ఆనంద్ బాబు చెప్పారు.

## రాష్ట్రంలో కరువు విలయతాండవం..

# పట్టించుకోని సీఎం జగన్: మర్రెడ్డి



- తాము పిలిస్తే వరుణదేవుడు పలుకుతాడన్న సజ్జల.. ప్రస్తుతం వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారు కదా!.
- పక్క రాష్ట్రాలతో దోస్తీ.. కేంద్రానికి దాసోహం ఇదే జగన్ నైజం

అమరావతి: రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే.. నివారణకు జగన్‌రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాటాడుతూ రైతుల విషయంలో జగన్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించడంలో చూపిస్తున్న శ్రద్ధ రైతుల పట్ల చూపడంలేదు. వ్యవసాయాన్ని అటకెక్కించారు. రైతు వ్యతిరేక విధానాల పట్ల నిరసన తెలుపుతున్న వారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారు. రాష్ట్ర అవసరాలను మరిచారు. రైతుల ఖాతాల్లో ఇవ్వని డబ్బులు ఇచ్చినట్లు బటన్లు నొక్కడాలే తప్ప ఇవ్వడం అంటూ లేదు. ఎప్పుడు చూసినా ప్రపంచ బ్యాంకు వద్ద అప్పు కోసం ఆలోచనలే తప్ప రైతు బాగు గురించి ఆలోచించరు. ఎప్పుడు చూసినా ప్రజాధనాన్ని దోచుకోవడానికి మార్గాన్వేషణలు చేస్తుంటారు. ఇలా ఈ నాలుగున్నర సంవత్సరాలు కాలక్షేపం చేశారు. రాష్ట్రాన్ని ముంచే పనిలో జగన్ ఉన్నారు. ఈ యేడాది రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదైంది. నష్టపోయిన రైతుల వద్దకు ప్రభుత్వాధికారులు వెళ్లి భరోసా కల్పించిన దాఖలాలు ఏమాత్రం లేవు. రాష్ట్రంలో వరి ధాన్యం పొట్ట దశలో ఉంది. ఇలాంటి సమయంలో వరికి నీరు అవసరం. నీటి కొరతతో వరి ఎండిపోతోంది. తాము పిలిస్తే వరుణదేవుడు పలుకుతాడన్న సజ్జల.. ప్రస్తుతం వరుణ దేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారు కదా! గతంలో చంద్రబాబు కరువులో పశువులను కాపాడటానికి క్యాటిల్ క్యాంపులు నిర్వహించారు. నేడు జగన్‌కు అవేమీ పట్టవు. పంట నష్టపరిహారం ఇచ్చి మరో పంట వేసుకోవడానికి ప్రభుత్వం ఏ మాత్రం సహకరించడంలేదు. పంటలు పండని ప్రాంతాలలో మిరప, పసుపు, అరటి తదితర పంటలు వేసినట్లు దొంగ రికార్డులు సృష్టించి నిధులు కాజేయడమే వారి పని. పంటలు వేసుకుని కష్టపడ్డ, నష్టపడ్డ రైతులకు డబ్బులిచ్చిన దాఖలాలు ఎక్కడా లేవు. రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమలో సాగు, తాగు నీటికి ఇబ్బందులు పడే పరిస్థితులొస్తున్నాయని శ్రీనివాసరెడ్డి అన్నారు.

### జగన్ చేతకానితనంతో నదీజలాలన్నీ సముద్రం పాలు

జగన్ చేతకానితనంతో దిగువ ప్రాంతంలో ఉన్న రాష్ట్రంలోని నదుల నీరంతా సముద్రం పాలౌతోంది. చంద్రబాబు హయాంలో నదులు, కుంటలు, వాగులు, వంకలు జలాశయాలు కళకళలాడేవి. నేడు అవి ఎండిపోయాయి. రాయలసీమ వాసులకు ముఖ్యమైన ఆధార పంట అయిన వేరుశెనగ సాగు కావడంలేదు. రాష్ట్రంలో పప్పుధాన్యాల పంట ఆశించిన దిశగా లేదు. రాష్ట్రంలో వేరుశెనగ పంట 40శాతం మాత్రమే వేశారు. 18లక్షల ఎకరాల్లో వేరుశెనగ పంట వేయాల్సి ఉండగా ఈ యేడాది ఆరేడు లక్షల ఎకరాల్లో మాత్రమే పంట వేశారు. పంట దిగుబడి తగ్గిపోయింది. నేడు ఎకరా పొలంలో పత్తి పంట వేయడానికి దాదాపు 40 వేలు ఖర్చుచేసి పంట ఎండిపోవడంతో రైతులు నష్టపోయారు. లక్ష రూపాయలు పెట్టి మిరప పంటవేస్తే ఆ పంట కూడా ఎండిపోతోంది. ఆరుతడి పంటలకు కూడా ప్రభుత్వం నీరివ్వడంలేదు. చంద్రబాబు రైతులకు కష్టం వచ్చినప్పుడు ఆదుకునేవారు. ప్రకృతి సహకరించనప్పుడు ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

ఆర్బీకేల్లో లిస్టు వేలాడుతుంటుంది కానీ డబ్బులు రావు.డబ్బులు వేసినట్లు జగన్ బటన్ నొక్కుతాడు కానీ డబ్బులు రావు. వైసీపీలో ఎవరు మేనేజ్ చేసుకోగలుగుతారో వారికే డబ్బులొస్తాయి. వర్షాధార పంటలు నష్టపోయిన వివరాలు సేకరించి నష్టపరిహారమివ్వాల్సిన అవసరం చాలా ఉందని శ్రీనివాసరెడ్డి అన్నారు.

### రైతులు పంట నష్టపోయి దిగాలుగా ఉన్నారు

వాణిజ్య పంటలు వేసిన రైతులు నష్టపోయి దిగాలుగా ఉన్నారు. జగన్ తన అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి నానా తంటాలు పడుతుంటాడు తప్ప నష్టపోయినవారి గురించి పట్టించుకోడు. పక్క రాష్ట్రాల్లో వారికి ఉపయోగపడుతుంటాడు.తన సంపాదనను కాపాడుకోవడానికే తిప్పలు పడుతుంటాడు. అవినీతిని దాచిపెట్టుకోవడానికి అష్ట కష్టాలు పడుతుంటాడు. కేసుల నుండి విముక్తి పొందడానికి కేంద్రం వద్ద మోకరిల్లుతాడు. పక్క రాష్ట్రాలతో దోస్తీ, దాసోహం. వెరసి కృష్ణా ట్రిబ్యునల్‌ను తిరిగి పొడిగించి రాష్ట్రానికి నష్టం వాటిల్లేలా చేశాడు. రాష్ట్రానికి ఉన్న కృష్ణా జలాల వాటాని కోల్పోయే పరిస్థితిని రాష్ట్రానికి తీసుకొచ్చాడు. నీటి సౌలభ్యత లేనందున దాదాపు 35లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేకపోయారు. జగన్ రాష్ట్రంలో ఫ్యాక్షన్ సంస్కృతిని పెంచి పోషిస్తున్నాడు. ప్రజానీకం జగన్ నైజాన్ని అంగీకరించే పరిస్థితుల్లో లేరు. తిప్పి కొడతారు. ఇప్పటికైనా జగన్ తన ఉన్మాద చర్యలు మానుకోవాలి. ఇప్పటికైనా జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను పక్కన పెట్టాలి. ఈ నెల 25 లోపు రైతుల డిమాండ్లు పరిష్కరించకపోతే ఆ తర్వాత ఉద్యమం ఉధృతం చేస్తామని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మరోసారి విద్యుత్ బాదుడుకు రంగం సిద్ధం: బొండా

- యూనిట్‌పై రూ. 1.15 అదనపు భారం, రాష్ట్ర ప్రజలకు జగన్ దసరా కానుక అని మండిపాటు
- ఇప్పటికే ట్రూఅప్ ఛార్జీల పేరుతో ఈఆర్‌సీ ముందు రూ.7,200 కోట్ల మేర ప్రతిపాదనలు
- జగన్ రెడ్డి అంతులేని అవినీతికి అంతిమంగా రాష్ట్రం బలి
- నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి వివిధ రూపాల్లో రాష్ట్ర ప్రజలపై మోపిన విద్యుత్ భారం రూ.64,388 కోట్లు
- ఇప్పటికే 8 సార్లు విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలపై రూ.25,993 కోట్ల భారం
- విద్యుత్ డిస్కంలకు జగన్ రెడ్డి పెట్టిన బకాయిలు రూ.34,776 కోట్లు
- జగన్ విద్యుత్ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నందునే ప్రజలకు ఛార్జీల భారాలు, డిస్కంలకు వేల కోట్ల అప్పులు



అమరావతి: అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇప్పటి వరకు 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై బాదుడే, బాదుడిని కొనసాగిస్తున్న జగన్ రెడ్డి మరో బాదుడికి రంగం సిద్ధం చేశాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. విపరీతంగా పెరిగిన విద్యుత్ చార్జీలతో ఇప్పటికే ప్రజలు నరకం అనుభవిస్తున్నారనే ఇంగితం కూడా లేకుండా తాజాగా ఏపీ ఈఆర్‌సీకి మరో రూ.7,200 కోట్ల వరకు పెంపు ప్రతిపాదనలు పంపాడని, యూనిట్‌కు అదనంగా మరో రూ.1.15 పైసలు పెంచేందుకు సిద్ధమయ్యాడని ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ నేటివరకు అంటే నాలుగున్నరేళ్లలోనే వివిధ రూపాల్లో ప్రజలపై రూ.64,388 కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపాడు. చంద్రబాబునాయుడు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా గతంలో ఏనాడూ ప్రజలపై పైసా భారం మోపింది లేదు. ప్రజలపై భారం వేయకుండా వారికి నాణ్యమైన విద్యుత్ ను కోతలు లేకుండా అందించి, రాష్ట్రాన్ని కూడా మిగులు విద్యుత్ ఉత్పత్తిలో నిలిపారు. ఏపీ ప్రజలకు దసరా పండుగ కానుకగా జగన్ రెడ్డి, ఒక్కో యూనిట్ కు అదనంగా రూ.1.15 పైసలు పెంచబోతున్నాడు. జగన్ రెడ్డి అంతులేని అవినీతికి అంతిమంగా రాష్ట్రమే బలి కానుంది. ముఖ్యమంత్రి దసరా మామూళ్లు కొట్టేస్తూ, ప్రజలకు మాత్రం దమ్మిడీ మిగలకుండా చేస్తున్నాడని బొండా ఉమా దుయ్యబట్టారు.

### ఎప్పుడు, ఎలా, ఏఏ పేర్లతో ప్రజలపై భారం వేశారంటే..

2020లో ఒక్కో యూనిట్ పై రూ.90 పైసలు భారం వేసి, రూ.1300 కోట్ల భారం మోపాడు. మరలా 2020లోనే కరెంట్ శ్లాబులు మార్చి నేరుగా ప్రజలపై మరో రూ.1500 కోట్ల భారం వేశాడు. 2021లో ప్రతి కిలోవాట్ కు అదనంగా రూ.10లు పెంచడం వల్ల రూ.3,542కోట్ల భారం మోపాడు. గతంలో వినియోగించుకున్న విద్యుత్‌కు ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.3,669కోట్ల భారం వేశాడు. ఏప్రిల్ 2022న శ్లాబుల సర్దుబాటు పేరుతో రూ.3,900 కోట్ల భారం వేశాడు. ఫ్యూయల్ అండ్ పవర్ కాస్ట్ అడ్జస్ట్ మెంట్ పేరుతో రూ.700 కోట్లు, 2021లో జరిగిన విద్యుత్ కొనుగోళ్ల సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.3,082 కోట్లు, 2023 ఫ్యూయల్ అండ్ పవర్ కాస్ట్ అడ్జస్ట్ మెంట్ (ఎఫ్.ఏ.పీ.పీ.సీ) పేరుతో రూ.400కోట్ల భారంవేశాడు. ఇప్పుడు వీటన్నింటికీ అదనంగా ట్రూఅప్ ఛార్జీలపేరుతో మరో రూ.7,200 కోట్లను ప్రజల ముక్కుపిండి వసూలు చేయడానికి జగన్ రెడ్డి సిద్ధమయ్యాడు. ఈ భారమంతా నేరుగా విద్యుత్ వినియోగదారులపై పడేదే. ఈ విధంగా విద్యుత్ ఛార్జీల పెంపు రూపంలో నేరుగా నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి ప్రజలపై దాదాపు రూ.25,293 కోట్ల భారం వేశాడు. దీనికి తోడు విద్యుత్ డిస్కంలు, సరఫరా సంస్థల ద్వారా పొందిన అప్పులు, ఇతర రుణాలు కలిపి మొత్తంగా జగన్ రెడ్డి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలపై వేసిన భారం రూ.64,388 కోట్లు.

తన అవినీతి కోసం, కమీషన్ల కక్కుర్తితో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కూడా జగన్ రెడ్డి పూర్తి గా భ్రష్టుపట్టించాడు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.36,261కోట్ల అప్పులు తెచ్చిన జగన్ రెడ్డి, హిందుజా సంస్థకు చెల్లించాలంటూ మరో రూ.2,834 కోట్ల అప్పు లు తెచ్చాడు. డిస్కంలకు వైసీపీ ప్రభుత్వం రూ.34,776 కోట్లు బకాయి పెట్టింది. దాంతో విద్యుత్ డిస్కంలు నిర్వీర్యమయ్యే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన బకాయిలు రాక, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తెచ్చి మరీ జగన్ సర్కార్ తన స్వార్థానికి వాడుకోవడంతో డిస్కంల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మొత్తంగా వైసీపీ ప్రభుత్వం డిస్కంలకు రూ.34,776కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. ఆ సొమ్ము చెల్లించకపోవడంతో డిస్కంల మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అటు ప్రజల్ని, ఇటు డిస్కంలను దెబ్బతీస్తూ, రాష్ట్ర విద్యుత్ రంగాన్నే నామరూపాలు లేకుండా చేసిందని బొండా ఉమా విమర్శించారు.

### కమీషన్లకోసమే ఒక్కో యూనిట్‌కు రూ.4.02 అదనపు చెల్లింపులు

మరోపక్క అధికధరకు జగన్ సర్కార్ బయట మార్కెట్లో విద్యుత్ కొంటూ ప్రభుత్వరంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థల్ని నిర్వీర్యం చేస్తోంది. కమీషన్ల కోసం అధికధరకు బయట నుంచి విద్యుత్ కొని వైసీపీ ప్రభుత్వం, ఇతర రాష్ట్రాల కంటే రూ.12,200 కోట్లు అదనంగా చెల్లించింది. ఈ సమాచారం సమాచార హక్కుచట్టం ద్వారా బయటకు వచ్చింది. బహిరంగ మార్కెట్లో సగటున యూనిట్ విద్యుత్ ధర రూ.4.75 ఉంటే, జగన్ సర్కార్ రూ.4.02 అదనంగా చెల్లించి, ఒక్కో యూనిట్‌ను రూ.8.77కు కొనుగోలు చేసింది. ఎందుకు ఇంత ఎక్కువ ధర రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందంటే కేవలం కమీషన్ల కోసమే. ఈ విధంగా అటు ప్రజల్ని, విద్యుత్ డిస్కంలను దారుణంగా దెబ్బతీసిన జగన్ రెడ్డి, మరోపక్క రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి సిద్ధమయ్యాడు. దేశంలో అనేక రాష్ట్రాలు రైతుల మోటార్లకు మీటర్లు పెట్టబోమని చెబితే, జగన్ సర్కార్ మాత్రం అప్పులు, దోపిడీ కోసం స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధమైందని బొండా ఉమా తప్పుబట్టారు.

### బయట మార్కెట్లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు, సెకీ ఒప్పందాల ద్వారా జగన్ రెడ్డి రూ.22 వేల కోట్లు కొట్టేశాడు

సెకీ ఒప్పందం ప్రకారం 17వేల యూనిట్ల సౌర విద్యుత్ ను యూనిట్ రూ.2.39కు ఒకేసారి 30 ఏళ్లపాటు కొనేలా ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాజస్థాన్ ప్రభుత్వం మాత్రం ఇదే సెకీతో అదే సౌర విద్యుత్ ను యూనిట్ రూ.1.39కే కొనేలా ఒప్పందం చేసుకుంది. ఏపీ ప్రభుత్వం ఒక్కో యూనిట్ కు అదనంగా చెల్లించిన రూపాయి ఎటుపోయింది? ఎవరి జేబుల్లోకి పోయింది? 2020 డిసెంబర్లో సెకీ పిలిచిన టెండర్లలో గుజరాత్ ప్రభుత్వ డిస్కంలు ఒక్కో యూనిట్ విద్యుత్ ను రూ.1.99కు కొనడానికి టెండర్లు పిలిస్తే, ఏపీ ప్రభుత్వం మాత్రం యూనిట్ కు రూ.2.50 కోట్ చేసింది. యూనిట్ కు 51పైసలు అదనంగా కోట్ చేసిన సొమ్ము ఎటుపోయింది? ఈ విధంగా ఇతర రాష్ట్రాలకంటే ఏపీ ప్రభుత్వం అధిక ధరకు విద్యుత్ కొంటూ, రూ.22 వేల కోట్లు నేరుగా జగన్ రెడ్డికి చేరేలా చేసింది. ఏపీ ముఖ్యమంత్రికి మేలు చేయడానికే రాష్ట్ర విద్యుత్ సంస్థలు సెకీ ఒప్పందంలో అదనపు ధరకు టెండర్లు వేశాయి. సెకీ ఒప్పందాల ద్వారా రూ.22వేల కోట్లు కొట్టేసిన జగన్ రెడ్డి, మరోపక్క విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలపై రూ.26 వేల కోట్ల భారం వేశాడని బొండా ఉమా తెలిపారు.

### విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నా జగన్ ప్రభుత్వంలో చలనం లేదు

రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే కాంట్రాక్ట్ ను తన బినామీ కంపెనీ అయిన షిరిడిసాయి ఎలక్ట్రికల్స్ కు జగన్ రెడ్డి అప్పగించాడు. ఆ సంస్థ నుంచే స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కొనాలనే నిబంధన పెట్టి రైతుల్నికూడా దోచేస్తున్నాడు. విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నా, రైతులు సబ్ స్టేషన్లు ముట్టడిస్తున్నా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించే స్థితిలో జగన్ ప్రభుత్వం లేదని బొండా ఉమా విమర్శించారు.

### అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లైనా ఇంకా గతప్రభుత్వంపై నిందలేనా?

అధికారంలోకి వస్తే అన్ని వ్యవస్థల్ని రక్షిస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయి నాలుగున్నరేళ్లు అవుతున్నా నేటికీ గత ప్రభుత్వం పైనే నింద లేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడు. తన దోపిడీ కోసం రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి, నేటికీ తన విషపత్రిక సాక్షిలో అన్నింటికీ టీడీపీ ప్రభుత్వమే కారణమంటూ దుష్ప్రచారం చేస్తున్నాడు. ప్రజల్ని భారాలతో బాదుతూ ఇప్పటికీ సిగ్గు లేకుండా గత ప్రభుత్వంపై నిందలేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. టీడీపీ ప్రభుత్వం రూపాయి విద్యుత్ ఛార్జీ పెంచకుండా ప్రజలకు మేలు చేస్తే, అప్పుడు లేని ట్రూ అప్ ఛార్జీలు, ఫ్యూయెల్ అడ్జస్ట్ మెంట్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు జగన్ రెడ్డి వచ్చాకే ఎందుకు తెరపైకి వచ్చాయి? జగన్ రెడ్డి విద్యుత్ రంగాన్ని తన ఆదాయవనరుగా మార్చుకున్నందునే నేడు రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. జగన్ కు విద్యుత్ నిర్వహణ, సరఫరా, తయారీ గురించి అసలేమీ తెలియదని బొండా ఎద్దేవా చేశారు.

# వెన్ను విరిచి వీల్ ఛైర్ ఇచ్చిన విధంగా జగన్ పాలన: కొల్లు

- చేతివృత్తుల వారికి సొంత కాళ్లపై నిలబడే ఉపాధి ఎక్కడ?
- సంక్షేమ పథకాలు రద్దు చేసి చేదోడుతో చిల్లరివ్వడం దగా చేయడమే
- కీలకమైన చైర్మన్ పదవుల్లో బీసీలేరీ?



అమరావతి: వెన్ను విరిచి వీల్ ఛైర్ ఇచ్చాను.. నన్ను మించిన దానకర్ణుడు లేడు అన్నట్లుగా జగన్ రెడ్డి వైఖరి ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బడుగు బలహీన వర్గాల వారిని అణగదొక్కి, అవమానాలకు గురిచేసి, చేదోడుతో చిల్లర విదిల్చి నా వల్లే మీరంతా బతుకుతున్నారన్నట్లు జగన్ వ్యవహరించడం సిగ్గుచేటని గురువారం ఒక ప్రకటనలో కొల్లు మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాసాధికార సర్వే ప్రకారం 13 లక్షలకు పైగా టైలర్లు, 5.50 లక్షల నాయీ బ్రాహ్మణులు, 11.63 లక్షల మంది రజకులు ఉన్నారు. కానీచేదోడు అంటూ జగన్‌రెడ్డి బటన్ నొక్కేది 3.25 లక్షల మందికే. మిగిలిన 17 లక్షల మందికి ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలి. గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఇదే నాయీ బ్రాహ్మణులు, రజకులు, టైలర్లకు గ్రూప్ రుణాలు, వ్యక్తిగత రుణాలు, ఆదరణ కింద పనిముట్లు అందించింది.నాయీ బ్రాహ్మణులకు బ్యూటీషియన్,ఇతర కోర్సుల్లో ట్రైనింగ్ ఇచ్చింది. సెలూన్లకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించింది. టైలర్లకు ఉచితంగా ఎలక్ట్రిక్ కుట్టు మిషన్లు, ఇతర పనిముట్లు అందించింది. కానీ జగన్‌రెడ్డి వచ్చాక అన్నీ రద్దు చేసి వారికి చిల్లర విదుల్చుతూ అదే మహా ప్రసాదం అనుకోమనడానికి సిగ్గుపడాలని కొల్లు విమర్శించారు.

చంద్రబాబు హయాంలో టీటీడీ ఛైర్మన్, ఏపీఐఐసీ ఛైర్మన్, తుడా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లాంటి రాష్ట్రస్థాయి ఛైర్మన్లు, 12 యూనివర్శిటీల్లో 9 యూనివర్శిటీ వీసీలుగా బీసీలను నియమించారు. సలహాదారులుగా, ఇతర పదవుల్లో బీసీలకు అగ్రతాంబూలం అందేది. కానీ, అలాంటి రాష్ట్రస్థాయి కీలక పదవుల్లో ఎన్ని పదవుల్లో బీసీలున్నారు? కనీసం బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు స్వతంత్రంగా నిర్ణయాలు కూడా తీసుకోనీయకుండా సొంత వర్గం వారితో అణగదొక్కుతున్నారు. ఇదేనా బీసీలకు తోడుగా నిలవడం. ఇదేనా బీసీలకు పదవులివ్వడం అంటే అని కొల్లు ప్రశ్నించారు.

బీసీలకు చెందిన రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు ఎన్టీఆర్, చంద్రన్న ఇచ్చిన రిజర్వేషన్లను 34 శాతం నుండి 24 శాతానికి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారు. బీసీలకు చెందిన 8వేల ఎకరాలు లాక్కున్నారు. విదేశీ విద్య, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలు, ఆదరణ లాంటి ఆర్థికాభివృద్ధి పథకాలు సహా 30 బీసీ పథకాలు రద్దు చేశారు. 70 మందిని హత్య చేశారు. 1500 మందిపై తప్పుడు కేసులు పెట్టారు. 2500 మందిపై దాడులకు పాల్పడ్డారు. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్వీర్యం చేశారు. బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు నాశనం చేశారు. ఇన్ని రకాలుగా బీసీలను దగా చేసి ఇంకా బీసీ ఉద్ధారకుడిని అని చెప్పుకోవడానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలని కొల్లు రవీంద్ర మండిపడ్డారు.

### భువనేశ్వరి ప్రజల్లోకి వస్తున్నారనగానే..

# ముఖ్యమంత్రికి, మంత్రులకు మతి చలించింది: పీతల సుజాత

- విజయమ్మ ఓదార్పు యాత్ర, షర్మిల పాదయాత్రలు ఎవర్ని మోసగించడానికి జరిగాయో చెప్పాలని అంబటికి సవాల్
- చంద్రబాబు తప్పు చేశారని కోర్టుల్లో నిరూపించలేక ముఖ్యమంత్రి, మంత్రులు పిచ్చికూతలు కూస్తున్నారు
- సొంత బాబాయ్‌ని చంపిన వారిని కాపాడినప్పుడే జగన్ వ్యక్తిత్వం ఏంటో జనాలకు అర్థమైంది
- అధికారం తలకెక్కి, అహంకారంతో మాట్లాడే మంత్రులకు మొసళ్ల పండగ ముందుంది



అమరావతి: అభివృద్ధి, సంక్షేమం తప్ప మరేమీ పట్టని మచ్చలేని నాయకుడు.. ప్రజల సుఖ సంతోషాల గురించి ఆలోచించే నిస్వార్థ నాయకుడైన చంద్రబాబు నాయుడిని అన్యాయంగా జైలుకు పంపిన జగన్మోహన్ రెడ్డి, అతని ప్రభుత్వం నిత్యం టీడీపీ అధినేతపై దుష్ప్రచారం చేస్తూ, వెర్రిమొర్రి ఆనందం పొందుతోందని మాజీ మంత్రి పీతల సుజాత విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, ఆయన కుటుంబం గురించి మంత్రులు, ఉప ముఖ్యమంత్రులు నోటికి అడ్డు, అదుపు లేకుండా పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ప్రజల్లోకి వెళ్లడాన్ని తప్పు పడుతున్న మంత్రి అంబటి రాంబాబు.. గతంలో వైఎస్ విజయమ్మ ఎందుకు ఓదార్పు యాత్రలు చేసిందో, జగన్ వదిలిన బాణాన్ని అంటూ ఆయన చెల్లి షర్మిల ఎందుకు పాదయాత్ర చేసిందో సమాధానం చెప్పాలి. వైఎస్ మరణంతో ఎన్నో గుండెలు ఆగిపోయాయంటూ విజయమ్మ చేసిన యాత్రఅంతా బూటకమని రాంబాబు ఉద్దేశమా? వైఎస్ చనిపోయినప్పుడు ఆయనపై అభిమానంతో ప్రజలు ఎవరూ చనిపోలేదని.. కేవలం తన ప్రయోజనాలకోసం జగన్మోహన్‌రెడ్డి ఆనాడు అబద్ధం చెప్పాడన్నది అంబటి రాంబాబు అభిప్రాయమా? అధికారంలో ఉన్నామన్న అహంకారంతో గతం, వర్తమానం మరిచి మాట్లాడితే, దానికి రెట్టింపు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే వాస్తవాన్ని మంత్రి అంబటి గ్రహించాలని సుజాత హితవు పలికారు.

చంద్రబాబు ఆరోగ్యంపై ఆయన కుటుంసభ్యులు, టీడీపీ నేతలే అబద్ధాలాడుతూ, సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారంటున్న అంబటి... గతంలో జగన్ కూడా అలానే చేశాడన్న ఆలోచనతోనే ఆ విధంగా మాట్లాడారా? సానుభూతి కోసం పాకులాడి... ప్రజల్ని తమ స్వార్థానికి వాడుకోవడం వైసీపీ నేతలకు, ముఖ్యమంత్రికి తెలిసినంతగా ఎవరికీ తెలియదు. జగన్మోహన్‌రెడ్డి బాబాయ్ హత్యకేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అవినాశ్‌రెడ్డిని కాపాడటంకోసం ఆయన తల్లిని అడ్డం పెట్టి రాజకీయాలు చేయలేదా? అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి వచ్చిన సీబీఐ అధికారులకు పోలీసుల్ని అడ్డు పెట్టి, భయభ్రాంతులకు గురిచేయలేదా? 16 నెలలు తాను జైల్లో ఉన్నాడు కాబట్టి.. జగన్ ఏదో రకంగా చంద్రబాబుని జైలుకు పంపాలని కుట్రలకు పాల్పడి, రాజ్యాంగ వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకొని తాను అనుకున్నది చేయగలిగాడు. జగన్‌రెడ్డి నీతిమాలిన రాజకీయాలను సమర్థిస్తున్న అంబటి రాంబాబు లాంటి మంత్రులకు, వైసీపీ నేతలకు మొసళ్ల పండగ ముందుంది. లక్షలకోట్ల ప్రజల సొమ్ము దోచేసిన జగన్మోహన్ రెడ్డి పెద్ద గజదొంగ అయితే, అంబటి లాంటి మంత్రులు చిల్లరదొంగలు. తమకు అంటిన అవినీతి మరకల్ని చంద్రబాబుకి అంటించాలని జగన్‌రెడ్డి అండ్ కో తాపత్రయపడుతున్నారని సుజాత తప్పుబట్టారు.

**వైసీపీకి, జగన్ రెడ్డికి భవిష్యత్ లేదని మంత్రులకు అర్థమయ్యే, చంద్రబాబు కుటుంబ సభ్యులపై పడి ఏడుస్తున్నారు**

వైసీపీకి, జగన్ రెడ్డికి ఇక భవిష్యత్ లేదని గ్రహించే జగన్మోహన్‌రెడ్డి, ఆయన పరివారం మొత్తం చంద్రబాబు కుటుంబాన్ని మానసికంగా దెబ్బతీయాలన్న దురాలోచనతో ఆడవాళ్లను కూడా అవహేళన చేస్తూ వారిపై పడి ఏడుస్తున్నారు. ఏనాడూ ఇంటినుంచి కూడా బయటకు రాని భువనేశ్వరిని అసెంబ్లీ సాక్షిగా అవమానించి రాక్షసానందం పొందారు. తన కుటుంబసభ్యుల నుంచి తాను ప్రాణాలతో బయటపడిన అనుభవం గతంలో నారాయణస్వామి చవి చూసినందునే...భువనేశ్వరిపై నిందలేశాడా? చంద్రబాబు ఆరోగ్యంపై సమాధానం చెప్పకుండా వైద్యపరీక్షల నివేదికలు బయటపెట్టకుండా మంత్రులు, ముఖ్యమంత్రి అసందర్భ ప్రేలాపనలు చేస్తూ, శునకానందం పొందుతున్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై ఆయన కుటుంబ సభ్యులతో పాటు, ప్రజలంతా తీవ్రంగా తల్లడిల్లిపోతుంటే, జగన్‌రెడ్డి,మంత్రులు, వైసీపీ నేతలు మాత్రం భుజాలు ఎగరేస్తూ పిచ్చి ఆనందం పొందుతున్నారు. జగన్మోహన్‌రెడ్డిపై 38 కేసులున్నాయి. ఆయన రూ.43వేల కోట్లు అవినీతి చేసినట్టు సీబీఐ, ఈడీ నిగ్గుతేల్చబట్టే 16 నెలలు జైల్లో ఉన్నాడు. చంద్రబాబు తప్పుచేశాడని 40రోజుల్లో ఒక్కఆధారం కూడా చూపించలేని జగన్..చివరకు తనకు తెలియకుండా చంద్రబాబు అరెస్ట్ జరిగిందంటూ కట్టుకథలు చెబుతున్నాడు. చంద్రబాబుని అన్యాయంగా జగన్మోహన్‌రెడ్డి జైలుకు పంపాడని ఇప్పటికే ప్రజలకు అర్థమైందని సుజాత అన్నారు.

**భయాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఆడవాళ్లని కూడా లేకుండా మంత్రులతో నిందలేయిస్తున్నాడు**

అధికారం కోసం సొంత బాబాయ్‌ను చంపించినందుకు, దళిత యువకుడిని చంపి అతని శవాన్ని డోర్ డెలివరీ చేసిన వాళ్ల భుజాలపై చేతులేసి తిరుగుతున్నందుకు, తప్పుల మీద తప్పులు చేస్తూ, నేరాలు ఘోరాలకు పాల్పడుతూ సిగ్గులేకుండా ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగుతున్నందుకు జగన్మోహన్ రెడ్డి సిగ్గుపడాలి. తప్పులు చేసి, నేరాలు, ఘోరాలకు పాల్పడేవారికి లేని భయం..బిడియం.. ఏ తప్పూ చేయని వారికి ఎందుకుంటాయి? ప్రజలు జగన్ కుట్రలు..కుతంత్రాలు గ్రహించి భువనేశ్వరికి మద్దతు తెలుపుతున్నారనే వారిని బయటకు రానీయకుండా జగన్ అడ్డుకుంటున్నాడు. చంద్రబాబుకు భయపడి ఆయన్ని జైలుకు పంపితే, ఇప్పుడు ఆయన కుటుంబసభ్యులు బయటకువచ్చి తనకు నిద్రలేకుండా చేస్తున్నారని జగన్ వణికిపోతున్నాడు. ముఖ్యమంత్రి, మంత్రులు చంద్రబాబు పై, ఆయన కుటుంబంపై ఎన్ని నిందలేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని పీతల సుజాత స్పష్టం చేశారు.

# 40రోజులైనా నయాపైసా అవినీతిని నిరూపించలేదు

### మాజీ మంత్రి కాలవ విమర్శ



అనంతపురం చైతన్యరథం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయ కక్షసాధింపు చర్యలను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన పట్టణంలోని 15వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి బాబుతో నేను కరపత్రాలను పంపిణీచేశారు. ఏ తప్పు చేయని చంద్రబాబును జైలు పాలు చేసి నలభై రోజులు గడుస్తున్నా వైసీపీ సర్కార్ నయాపైసా అవినీతిని కూడా బయట పెట్టలేకపోయిందన్నారు. క్విడ్ ప్రోకో పద్ధతిలో 2004తరువాత పెద్ద ఎత్తున జగన్మోహన్ రెడ్డి సంస్థల్లోకి నిధులు మళ్లిన అంశం ఇంకా జనం మదిలో ఉందన్నారు. పక్కా సాక్ష్యాధారాలతో సీబీఐకి దొరికిన ఆర్థిక నేరస్తుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. చంద్రబాబుకు, ఆయన కుటుంబ సభ్యులకు నిధులు వచ్చాయని జగన్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను నిరూపించలేక పోయ్యారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై అన్ని ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు వైసిపి పాలనపై తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశారు. చంద్రబాబు జైలు నుండి ఎప్పుడు బయటకు వస్తారన్న ఆవేదన, ఆతృత అందరిలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచకాలకు, కక్ష సాధింపు చర్యలకు తగిన బుద్ధి చెప్పడానికి ఎన్నికల కోసం ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారన్నారు. జగన్ ను రాజకీయంగా సమాధి చేయడానికి అన్ని వర్గాల వారు సిద్ధంగా ఉన్నారని కాలవ శ్రీనివాసులు వివరించారు.

# తప్పుడు కేసులతో చంద్రబాబును జైల్లో పెట్టారు

**- అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకరచౌదరి**



అనంతపురం చైతన్యరథం: తప్పుడు కేసులు తోనే చంద్రబాబుని జైల్లో నిర్బంధించారని అనంతపురం టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి విమర్శించారు. రుద్రంపేట టీడీపీ కార్యాలయం వద్ద గురువారం వందల మందితో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజావేదికలో ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనపై ఒక్క కేసు లేదన్నారు. ఓడిపోయిన తర్వాత క్యాడర్ తో పాటు తన పైన కూడా పలు కేసులు నమోదు చేసి శునకానందం పొందుతున్నారన్నారు. మంచిని పెంచుదాం చెడును తుంచుదామని సంకల్పంతోనే ఈ ప్రజా వేదిక నిర్వహిస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని కలవడానికి రాజమహేంద్రవరం వెళ్తే కేసులు పెడతారట అని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలతోనే ఇలాంటి వికృతి చేష్టలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్ తో, రుద్రంపేట క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, బోయపాటి బాలప్ప, కుమార్ నాయుడు, నెట్టెం కొండయ్య ,వడ్డే మురళి ,గంగవరం అంజి, గౌరం లక్ష్మిరెడ్డి,ఉప్పర శ్రీనివాసులు, గుత్త వెంకటేష్, జూటూరు వెంకటేష్, లక్ష్మన్న ,నారాయణస్వామి, జూటూరునాగ, గంగవరం శివ, చెరుకూరి సుధాకర్,అంజనేయులు, ఉప్పర శ్రీనివాసులు, ఉప్పర పుల్లన్న, నారాయణస్వామి, ముత్యాలు, చౌదప్ప చాకలి కొండయ్య, సిద్ధప్ప నాయుడు, బోయపాటి అరుంధతి, ఈడిగ సుజాత, బోయ అంజలి ,బండి ఆదిలక్ష్మి , జూటూరు మౌనిక, జూటూరు అఖిలతోపాటు అర్బన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు చంద్రబాబు పక్షానే ఉన్నారు

**గండేపల్లిలో 4వ రోజు బాబుతో నేను కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ**

కాకినాడ, చైతన్యరథం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించిన రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పక్షానే నిలుస్తారని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. నాలుగో రోజు గండేపల్లి గ్రామంలో జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలసి ఆయన ఇంటింటికి వెళ్ళి వైకాపా ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారిపై చేసిన కుట్ర ను ప్రజలకు వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. నెహ్రూ పర్యటనకు ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించిన చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయలేరన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెంట ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నించినందుకు, అక్రమాలను ఎత్తిచూపినందుకు చంద్రబాబును



నిర్బంధించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు విడనాడి చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ అంతిమ విజయం చంద్రబాబునే వరిస్తుందని అన్నారు.

# అధినేత కోసం అలుపెరగని పోరు!

**చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై 37వ రోజూ కొనసాగిన నిరసనలు - 'బాబుతో నేను' కార్యక్రమం ద్వారా ఇంటింటి ప్రచారం, ప్రజావేదికలు నిర్వాహణ ర్యాలీలు, రైతు రథాలతో చంద్రబాబుకు సంఘీభావం**





అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ పార్టీ నేతలు, శ్రేణుల నిరసనలు 37వ రోజు గురువారం కూడా కొనసాగాయి. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండలంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి సైకిల్ యాత్ర చేపట్టారు. సజ్జాపురం ఎస్సీ కాలనీ నుంచి పత్తేపురం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు ఎటువంటి మచ్చ లేకుండా అక్రమకేసు నుంచి త్వరగా బయటికి రావాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అర్చనలు, పూజలు చేయించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఇంఛార్జ్ శావల దేవదత్ స్థానిక నాయకులతో కలిసి తిరువూరు పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్నూలు జిల్లా ఆదోని టీడీపీ ఇంచార్జ్ శ్రీ మీనాక్షి నాయుడు ఆదోని నుండి ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పాదయాత్రలో మంత్రాలయం ఇంఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, ఉమాపత్రి నాయుడు పాల్గొన్నారు. అనంతపురం జిల్లాలో మాజీ మంత్రి పరిటాల సునీత నవరాత్రుల సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో దీపోత్సవం నిర్వహించారు. 9 మంది మహిళల చేత ఒక్కొక్క మహిళ 365 దీపాలు కలిగిన వత్తి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు పేరు మీద అర్చనలు చేయించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం పూడిమడక వద్ద పార్లమెంట్ అధ్యక్షులు బుద్దా నాగజగదీశ్వరావు, మాజీ ఎంపీ పప్పల చలపతి రావు స్థానిక నాయకులతో కలిసి సముద్రంలోకి దిగి నిరసన తెలిపారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో 58వ వార్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 2019 ఎంపీ అభ్యర్థి భరత్, టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గ రైతులు వినూత్నంగా నిరసన తెలిపారు. తెలుగుదేశం హయాంలో రైతురథం పథకం కింద లబ్ధిపొందిన రైతులు ఆ నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలం గొనభావి గ్రామం వద్ద ట్రాక్టర్లతో చంద్రబాబుకు సంఘీభావం ప్రకటించారు. వ్యవసాయ పనులను మానుకుని వివిధ గ్రామాలకు చెందిన రైతులు గోనభావి వద్దకు చేరుకున్నారు. అనంతరం తమ ట్రాక్టర్లను వరుసగా నిలబెట్టి మేము సైతం బాబు కోసమంటూ నినదించారు. కాకినాడ సిటీ నియోజకవర్గం నందు మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించగా పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.













సంపాదకీయం

చైతన్యరథం

# ఉన్మాది పాలనలో ప్రజాస్వామ్యంపై ఉక్కుపాదం!

జగన్ ఉన్మాదానికి, ఫాసిజానికి అధికారం తోడై ప్రజాస్వామ్యం నిర్బంధాల కింద నలిగిపోతున్నది. ప్రభుత్వం మాదే, వ్యవస్థలు మావే, మేము చెప్పిందే న్యాయం, మేము చేసిందే చట్టం, మేము చేసేదే పరిపాలన అన్నవిధంగా వ్యవహరిస్తున్నారు. తమ ప్రభుత్వానికి ఎదురు ఉండకూడదని, మాకు వ్యతిరేకంగా ఎవరూ నోరు తెరవద్దని, మాకు వ్యతిరేకంగా ఉద్యమాలు చెయ్యకూడదని, తమకు అందరు భయపడాలని నిరంకుశంతో, నిర్బంధాలతో పాలన సాగిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించే, విమర్శించే హక్కుప్రజలకు, రాజకీయ పార్టీలకు రాజ్యాంగం ప్రాప్తించింది. ప్రశ్నిస్తున్న, విమర్శిస్తున్న వారి నోళ్లను పెద్ద దబ్బళంతో నోళ్లు కుట్టేసి రాజ్యమంతా సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని ప్రచారం చేసుకోవాలని చూస్తున్నది జగన్ ప్రభుత్వం. శాంతియుత ప్రదర్శనలు, నిరసనలు జరిపే ప్రాథమిక హక్కు రాజకీయ పార్టీలకు, ప్రజలకు వుంది. హింసకు తావు లేకుండా వారి హక్కును వినియోగించుకునేలా పోలీసులు తోడ్పాటు అందించాల్సివుంది. శాంతి యుత ప్రదర్శనలు అడ్డుకోవడం, అక్రమంగా గృహనిర్బంధాలు చెయ్యడం అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం. అధికార పార్టీ చెప్పిందని ప్రతిపక్షాలను గృహనిర్బంధాలు చేస్తున్నారు. ఫాసిస్టులు, నియంతలు పాలకులు అయితే పరిపాలన ఇలానే ఉంటుంది. జగన్ ప్రభుత్వంలో నిర్బంధం, అణచివేతలు, వేధింపులు, రౌడీయిజం తారాస్థాయికి చేరింది. ప్రజా ఉద్యమాలపై లెక్కలేనన్ని కేసులు బనాయిస్తూ, ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా కల్పించిన హక్కులను కాలరాస్తున్నారు. నాలుగున్నరేళ్లుగా శాంతయుత ప్రదర్శనలకు సభలకు అనుమతులు నిరాకరించడం, ముందస్తు అరెష్టులు చెయ్యడం, గృహ నిర్బంధాలు వంటి నిరంకుశ చర్యలతో పాలన సాగిస్తున్నారు. విద్యార్థులు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు,మహిళలు ఇలా వారి సమస్యలపై శాంతియుత ప్రదర్శనలను పోలీసులు అణచివేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు కనీసం బాధితులను పరామర్శకు కూడా వెళ్లకుండా నిర్బంధిస్తున్నారు.

రోడ్డు ఎక్కితే అరెస్టు, గడప దాటితే అరెస్టు, గుడికి వెళితే అరెస్టు, పరామర్శలకు వెళ్ళవద్దు, ఇంట్లో వర్ధంతులు జరుపు కోవద్దు, పన్నస్లు జరుపు కోవద్దు, అ పన్నస్లకు ఎవరు వేళ్ళ వద్దు,పోలీసులకు వినతి పత్రాలూ ఇవ్వొద్దు, ఈ విధమైన కర్కశ నిర్బంధాల కింద నలిగి పోతున్నారు ఆంధ్రులు. శాంతియుత నిరసనలు, ర్యాలీలు చేసుకోవడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు కానీ ఆ హక్కును వైసీపీ ప్రభుత్వం కాల రాస్తుంది. ఏళ్ల తరబడిఆంధ్రప్రదేశ్‌లో 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ పేరుతో నిత్యం నిర్బంధ కాండ నడుస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా నెలల తరబడి ఆంక్షలు అమలవుతున్నాయి. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రం నిర్బంధాలతో నలిగిపోతున్నది. 40 రోజులుగా చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ఏ రూపంలో నిరసన వ్యక్తం చేయాలనుకున్నా పోలీసులు అందుకు అడుగడుగునా అడ్డుకొంటున్నారు. ఎందుకు అడ్డుకొంటున్నారు అంటే 30పోలీస్ యాక్ట్, 144సెక్షన్ అమలులో ఉన్నాయని బెదిరిస్తున్నారు. ర్యాలీల్లో పాల్గొంటున్న నేతలు, కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. మహిళలు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టినా, భక్తులు గుడిలో పూజలు చేసినా, అఖరికి చంద్రబాబు కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లినా, 144 సెక్షన్ పేరుతో అడ్డుకుంటున్నారు. అనుమతులు నిరాకరిస్తున్నారు. ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిరసన తెలిపే హక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించింది. అదే సమయంలో శాంతి భద్రతల నిర్వహణ కోసం కొన్ని సహేతుకమైన ఆంక్షలు విధించే అధికారం కూడా పోలీసులకు ఉంటుంది. నిరసనలు హింసాత్మకంగా మారే అవకాశం ఉన్నప్పుడు అక్కడి సబ్ డివిజనల్ పోలీసు అధికారి డీఎస్పీ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తారు. ప్రజలు కర్రలు, రాళ్లు చేతబట్టుకుని రోడ్డెక్కే అవకాశం ఉంటే 144 సెక్షన్ అమల్లోకి తీసుకొచ్చి శాంతి భద్రతలను కాపాడతారు. అవసరమైతే అదనపు బలగాలను మోహరిస్తారు.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బాధితులను పరామర్శించే స్వేచ్ఛ కూడా లేదు. ఇది ప్రజాస్వామ్యమా? లేక రాచరికమా? స్వాతంత్ర్యోద్యమంలో కూడా ఇంత నిర్బంధం, నిరంకుశం ఎరుగవేమో అంటున్నారు ప్రజలు. రాష్ట్రంలో వినాశకరమైన,విచారకరమైన పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రశ్నిస్తే సంకెళ్లు,ఎదురు తిరిగితే జైళ్లు అన్న విధంగా పౌర హక్కులను ఉక్కు పాదంతో అణచివేస్తున్నారు. అధికార పార్టీ దన్నుతో పోలీసులు అత్యంత పాశవికంగా ప్రవర్తిస్తున్నారు. వివేకం లేకుండా అక్రమకేసులు బనాయించి వేధిస్తూ వారి గొంతులు నొక్కుతున్నారు. పోలీసులు ప్రజల, ప్రతిపక్షాల హక్కులు,స్వేచ్ఛను కాపాడడానికి వున్నారని హైకోర్టు హెచ్చరికలను దులపరించుకొని అదే పంథాలో వ్యవహరించడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది. లా-అండ్ ఆర్డర్ కాపాడటంలో పోలీస్ వ్యవస్థ ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న పోలీస్ వ్యవస్థ నేడు నిర్వీర్యం అయింది రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా అధికార పార్టీ నాయకుల ఆదేశాలు పాటిస్తూ హత్యలు, అరాచకానికి, నేరస్తులకు వంతపాడుతూ బాధితులను బెదిరించారు. బాధితులు పోలీస్ స్టేషన్లకు వెళ్లి ప్రజలు తమసమస్యలు చెప్పుకొనే పరిస్థితులు లేవు. దాడులను, అరాచకాలను ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి హింసించారు. సిఐడి కేవలం వేధింపుల విభాగంగా మారి ప్రతిపక్ష నాయకులపై అక్రమకేసులు బనాయించి అరెస్టులు చేస్తోంది. దాడులు చేసిన వారిని వదిలేసి బాధితులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తున్నారు.జనహితం కోసం పనిచేయాల్సిన పోలీసులు పాలకుల హితం కోసం పనిచేస్తున్నారు.

సమతూకాన్నిపాటించే క్రమంలో పోలీస్ వ్యవస్థ తన ఔన్నత్యాన్ని, స్వయం ప్రతి పత్తిని,విశ్వసనీయతను కాపాడుకోవడం అత్యవసరం. అణచివేత, అక్రమకేసులకు సంభంధించి హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఏపీ పోలీసుల విధానం ఎమెర్జెన్సీ ని తలపిస్తోందని, బీహార్ కన్నా అక్రమ నిర్బంద కేసులు ఏపీ లోనే ఎక్కువగా నమోదు అవుతున్నాయని, రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు అవుతుందా అని, పోలీసులు చట్ట నిబంధనలు ఏ మాత్రం పాటించడంలేదని ధర్మాసనం చీవాట్లు పెట్టినా పోలీసుల వైఖరిలో మార్పు రావడం లేదు. వ్యక్తుల నిర్బంధం విషయంలో పోలీసుల తీరు సిగ్గు చేటని,ఇది రాష్ట్రానికి తలవంపులు అని కూడా హైకోర్టు వ్యాఖ్యానించింది. దేనికైనా ఒక హద్దు ఉంటుందని, దానిని ఎవరు అతిక్రమించరాదని స్పష్టం చేసింది. శాంతి యుతంగా సభలు,ప్రదర్శనలు జరిపే హక్కు రాజకీయ పక్షాలకు వుందని రాజ్యాంగము నిర్ధారించింది. పాలకులు నిరంకుశంగా నా ప్రభుత్వం, నా ఇష్టం అన్న విధంగా పాలకులు వ్యవహరిస్తుంటే ప్రజలు, ప్రతిపక్షం మాత్రం చట్టాలను ఎందుకు గౌరవించాలి? పాలకుల తప్పులను, అసమర్ధతను, వైఫల్యాలను, జరుగుతున్న నేరాలను, ఘోరాలను ప్రతిపక్షం ప్రశ్నించడం నేరమా? ఆందోళనలు చెయ్య కూడదా? విభిన్న అభిప్రాయాలు చెప్పడానికి, ప్రభుత్వ వుత్తర్వులను, నిర్ణయాలను వ్యతిరేకించే హక్కు ప్రతిపక్షానికి లేదా?పోలీసులు నిరంకుశంగా వ్యవహరించి ప్రతిపక్షాల హక్కులను కాలరాయడం సమంజసమా? ప్రజలకు, చట్టానికి, పోలీసులు జవాబు దారీగా వుండాలని జాతీయ పోలీసు సంఘం నిర్దేసం ఆచరణలో ఆవిరైంది.

విశాల విధ్యుక్త ధర్మాన్ని నిష్టతో నిర్వహించాల్సిన పోలీసు వ్యవస్థ గాడి తప్పిన వైనం జగన్ పాలనలో అన్నీ చోట్ల కళ్ళకు కడుతుంది. ప్రజాస్వామ్య కల్పవృక్షాన్నే పెకలించే స్థాయిలో నియంతృత్వం జడలు విరబోసుకొన్నది జగన్ పాలన. అహంకారంతో, ప్యాడ లిస్ట్ స్వభావంతో పరిపాలన సాగిస్తున్నారు. జగన్ ప్రభుత్వ అరాచకం, వేధింపులు, సాధింపులు, నియంతృత్వంపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతున్నది. ఇప్పటికైనా పోలీసులు ప్రజల, ప్రతిపక్షాల హక్కులను హరించడం మంచిది కాదని గుర్తించాలి. పోలీసులు ప్రజల రక్షణ కోసం వున్నారా?లేక ప్రజల కట్టే పన్నులద్వారా జీతాలు తీసుకొంటు ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రతిపక్షాన్ని అణచి వెయ్యడానికి వున్నారా అన్నది పోలీసు వ్యవస్తే తేల్చుకోవాల్సి వున్నది. ప్రజలకు విధేయులుగా వుండాల్సిన పోలీసు వ్యవస్థ పాలకులకు విధేయులుగా వున్నామని నిరూపించుకోవ దానికి పోలీసు వ్యవస్థ అంతులేని ఆరాటం ప్రదర్శిస్తుంది రాష్ట్రంలో. ఇది అత్యంత ప్రమాదకరం.జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. తాడేపల్లి ప్యాలెస్‌లో వున్న సలహాదారుడి నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం ఎవరెర్ని అరెస్టు చెయ్యాలో,ఎవర్ని నిర్బంధించాలో, ఎవరిపై అక్రమ కేసులు పెట్టాలో అన్న ఆదేశాలపై పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఈ కారణంగానే రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలుకు నోచుకోవడం లేదు. ప్రజల రక్షణకు విధేయులుగా ఉండాల్సిన పోలీసులు పాలకులకు విధేయులుగా ఉన్నామని నిరూపించుకొనేందుకు ఉబలాట పడుతూ ప్రజాస్వామ్యంపై ఉక్కు పాదం మోపుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బాధితులను పరామర్శించే స్వేచ్ఛ కూడా లేదు. ఇది ప్రజాస్వామ్యమా? లేక రాచరికమా? స్వాతంత్ర్యోద్యమంలో కూడా ఇంత నిర్బంధం, నిరంకుశం ఎరుగవేమో అంటున్నారు ప్రజలు.

## ఆరుతడి పంటల రక్షణకు తక్షణం నీటి విడుదల చేయాలి

### తూబాడులో 'బాబుతో నేను' కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట చైతన్యరథం: కరవు మంటల్లోని రైతుల కష్టాలను ఇప్పటికైనా సీఎం జగన్ చూడాలని.. అరుతడి పంటల రక్షణకు సాగర్ నీటి విడుదలను కొనసాగించాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం తూబాడులో గురువారం బాబుతో నేను కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లారావు పార్టీ శ్రేణులతో, స్థానిక యువత, మహిళలకు వైకాపా ప్రభుత్వ దుర్మార్గాలపై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన ప్రజావేదిక రచ్చబండ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ఈ ఏడాది వర్షాలు సరిగా లేనందున వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలే సాగు చేయాలని సెప్టెంబరు 7న గుంటూరులో జరిగిన సాగునీటి సలహా మండలి, వ్యవసాయ సలహామండలి సమావేశంలో చెప్పిన మంత్రి అంబటి ఇప్పుడు ఎండుతున్న పంటలపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని, మానవతాదృక్పథంతో అయినా నీటిని ఎందుకు రప్పించలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు. నీటితడులు అందక పంటలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతుల ఘోష వైకాపా సర్కారుకు వినబడట్లేదా? అని ప్రశ్నించారు.

వ్యవసాయ రంగం, సాగు పరిస్థితులపై కనీసం శ్రద్ధపెట్టని జగన్ ప్రభుత్వం లక్షలాదిమంది అన్నదాతల్ని కన్నీటి సంద్రంలో ముంచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అరుతడి పంటలకు కనీసం నీటిని విడుదల చేయకుండా నిలువునా ఎండబెట్టిన పాపం ఎవరిదో ముఖ్యమంత్రి జగన్, స్థానిక మంత్రి అంబటి రాంబాబు సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంటలను కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదన్నారు. నిజానికి అరుతడి పంటలకు నీరు ఇస్తామని చెప్పడంతో అధికసంఖ్యలో రైతులు మిర్చి సాగు చేశారు. ఇప్పుడు చూస్తే... పొలాలకు నీరందే పరిస్థితి లేక అన్నదాతలు ఆక్రోశిస్తుంటే.. పాలకులేమో నీరో చక్రవర్తిలా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

రాష్ట్రానికి ఇదేం కర్మో అర్థం కావడం లేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ కుడికాల్వ కింద రైతుల అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని అత్యవసరంగా నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా బోర్డుతో చర్చించి అయినా సరే అరుతడి పంటల్ని కాపాడేందుకు నీటి విడుదలను కొనసాగించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్, గ్రామ అధ్యక్షులు షేక్ ఖాజా వలి పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైసీపీకి స్వస్తి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

### మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



గూడూరు చైతన్యరథం: వచ్చే ఎన్నికల్లో వైసీపీకి స్వస్తి చెప్పి చంద్రన్న పాలనకు స్వాగతం పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గూడూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. గూడూరు పట్టణంలోని 9,11వ వార్డులో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా నాయకులు, స్థానికులతో కలసి ఇంటింటికి కరపత్రాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాశిం మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని ప్రజలే తెలియజేస్తున్నారని, అన్యాయం ఎక్కువ రోజులు సాగదని న్యాయం తప్పక గెలుస్తుందని అన్నారు. చంద్రబాబు కుటుంబ సభ్యులపై వైసీపీ నాయకుల తీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచి పద్ధతి కాదని వైసీపీ అరాచక పాలనకు ప్రజలు త్వరలో తగిన బుద్ధి చెబుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ/ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, దువ్వూరు రవీంద్ర రెడ్డి,జనార్ధన్ రెడ్డి, నరసింహ నాయుడు,నాజరుద్దిన్,అలీ హుస్సేన్,చంద్ర మౌళి,కస్తూరి గురవయ్య, రమణయ్య,రావుల శివ ప్రసాద్ గౌడ్, యువత బత్తిన ప్రణీత్ యాదవ్, సునీల్, దయాకర్, మహిళలు గుండాల లీలావతి, మట్టం శ్రావని రెడ్డి, గుండాల భారతి, రేవతి, సుధా, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు, లోకేష్‌కు వస్తున్న

# జనాధరణ తట్టుకోలేక అక్రమ అరెస్టులు చేయిస్తున్న జగన్

- శిక్షణ తీసుకున్న వారే చెబుతున్న వినిపించుకొని చెవిటి ప్రభుత్వం
- అధికారాన్ని అడ్డుపెట్టుకొని మిడిసి పడుతున్న ప్రభుత్వం
- రాబోయే ఎన్నికల్లో ప్రజలే వైసీపీకి బుద్ధి చెబుతారు : ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం) : బాబుతో నేను కార్యక్రమాన్ని కందుకూరు పట్టణం 8వ వార్డులో నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పాలన, వైసీపీ నేతల దందాల గురించి వివరిస్తూ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కరపత్రాలు పంచారు.
స్కిల్ డెవలప్మెంట్ కేసులో వాస్తవాలు ఏమిటో, శిక్షణ పొందిన వారే బయటకు వచ్చి చెబుతున్నా ఈ చెవిటి ప్రభుత్వానికి వినబడటం లేదన్నారు. లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుది. చంద్రబాబు, లోకేష్ యాత్రలకు వస్తున్న జన స్పందనను తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టులు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు మిడిసి పడుతున్నారని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుంచుకుంటే మంచిదని, అధికారులు కూడా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వైసీపీ నేతలకు వడ్డీతో సహా చెల్లిస్తాం. కందుకూరులో వైసీపీ నేతల దందా మితిమీరి పోయింది. ఇసుక, మట్టి దోచుకోవడమే గాక కొండలను పిండి చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లోనే అక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు గ్రహించారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారు. ఈసారి కందుకూరులో పసుపు జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మీ ప్రాంతాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల తీరును ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలలో సగానికి పైగా ఎత్తేశారు. బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం తప్ప, జగన్ చేసిన గొప్పేమీ లేదు. ఈసారి అందరూ చంద్రబాబుకు అండగా నిలబడండి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, స్థానిక నాయకులు రావి రాంబాబు, అత్తోట మాల్యాద్రి, కలవకూరి మాధవరావు, మహర్షి శ్రీను, దివి రవిశేఖర్, వడ్డెళ్ళ వెంకట్రావు, రావి జాలయ్య, రావి వెంకటేశ్వర్లు, చిమ్మిరి రామచంద్ర ప్రసాద్, దివి మల్లికార్జున, ఓరుగంటి వెంకట్రావు, కాకుమాని ఆంజనేయులు, కాకుమాని శీను, బొట్ల రమణయ్య, నల్లూరి సింగయ్య, బిల్లం వెంకటేశ్వర్లు, పిడికిటి రఘు, గనిపినేని మల్లికార్జున, ఉన్నం కృష్ణమోహన్, వేముల నాగయ్య, దివి వెంకటేశ్వర్లు, అమరా రామలింగయ్య, దివి కోటేశ్వరరావు, గుండవరపు రమేష్, ద్రోణాదుల మణి, దివి శ్రీధర్, కల్లూరి శ్రీనాథ్, పచ్చవ నవీన్, రావి పద్మ, చల్లా కృష్ణవేణి, అశ్విని సుధారాణి, ముక్కు ప్రసన్న, గోగినేని రాధ, రావి వరమ్మ, వెంకటలక్ష్మి, చిమ్మిరి పావని, జొన్నలగడ్డ సుశీల, వర్దినేని వరలక్ష్మమ్మ, కంసాని మయూరి, తాటికొండ అనిల్ కుమార్, నాయకులు చదలవాడ కొండయ్య వడ్డెళ్ల రవిచంద్ర, షేక్ రఫీ, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, కల్లూరి వెంకటేశ్వర్లు బత్తిన మాల్యాద్రి, పులి నాగరాజు, షేక్ జియావుద్దీన్, షేక్ గౌస్ బాషా, నగర జయకృష్ణ, కోటపూరి శీను, వడ్లమూడి చెంచు నారాయణ, మచ్చా మనోహర్, షేక్ మమ్ముషా, షేక్ అబ్దుల్ రెహమాన్, నల్లూరి యలమంద, లింగాబత్తిన మాల్యాద్రి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాజమండ్రి లో నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన జీవీ ఆంజనేయులు

వినుకొండ (చైతన్యరథం) : చంద్రబాబు జైలుకెళ్లిన విషయం విని వినుకొండ నియోజకవర్గంలో ఇద్దరు చనిపోయారని నారా భువనేశ్వరికి టీడీపీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు వివరించారు. వేల్పూరికి చెందిన మణికంఠ, రేమిడి చర్లకు చెందిన హుస్సేన్ సాహెబ్ మృతి చెందిన వివరాలు భువనేశ్వరి దృష్టికి తీసుకెళ్లిన ఆంజనేయులు. ఓ ముస్లిం మైనారిటీ, మరో యువకుడు ప్రాణాలు కోల్పోయారనే విషయం తెలుసుకుని ఎంతో కలత చెందారు. త్వరలోనే తాను నిజం గెలవాలి పేరిట కార్యక్రమం చేపడుతున్నాననీ ఇద్దరు కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శిస్తానని భువనేశ్వరి తెలియజేశారు. ప్రజలంతా ధైర్యంగా ఉండాలని, చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని తన మాటగా అందరికీ చెప్పాలని భువనేశ్వరి సూచించారు. నిజం గెలవాలి కార్యక్రమం వినుకొండ నుంచీ ప్రారంభించాలని భువనేశ్వరిని జీవీ ఆంజనేయులు కోరారు. చంద్రబాబు అక్రమ కేసులు రిమాండ్ నుండి ఆరోగ్యంగా త్వరగా విడుదల కావాలని ఆదోని నుండి ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేసిన ఆదోని టీడీపీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు. ఈ పాదయాత్ర కు మద్దతుగా ఎరిగేరి గ్రామం నుండి ఉరుకుంద వరకు పాదయాత్ర చేసిన మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నవ్యాంధ్ర పురోగతికి "క్విట్ జగన్" నినాదంతో యువత ముందడుగు వేయాలి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): అసమర్థ, అరాచక పాలనతో యువత భవితను అంధకారంలోకి నెట్టిన జగన్‌ని పారద్రోలే విధంగా యువత సమాజంలో చైతన్యం తీసుకుని రావాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ పేర్కొనారు. కక్షసాధింపులు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టని పాలనలో తరలిపోయింది కంపెనీలే కాదు యువత భవిత కూడా అనేది గ్రహించాలన్నారు. అనేక హామీలతో ప్రజల్లో ఆశలు కలిగించి అధికారంలోకి వచ్చాక, వాటన్నింటిని పక్కనపెట్టి తన వ్యక్తిగత ప్రయోజనం కోసం, తన కేసుల మాఫీ కోసం, బెయిల్ పొడి గింపు కోసమే, తన అధికారాన్ని ఉపయోగించే జగన్ లాంటి అవినీతి పరుడితో రాష్ట్ర ప్రగతి శూన్యమని ఆయన అన్నారు. దగా పడిన రాష్ట్రానికి విజన్ లేని, ప్రజల పట్ల బాధ్యత లేని వ్యక్తి పాలనతో భవిష్యత్తు తరాలకు కూడా శాపంగా మారుతోందన్నారు.సమాజంలో మార్పు యువత చైతన్యం తోనే సాధ్యం, ఓటు అనే ఆయుధంతో ప్రజా ప్రయోజనాల కోసమే పని చేసే అవినీతి లేని నాయకులను ఎన్నుకోవడమే కాక జగన్ లాంటి ఆర్థిక ఉగ్రవాదిని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

### రాజమండ్రి వెళ్లి నారా భువనేశ్వరికి

# సంఘీభావం తెలిపిన పశ్చిమ టీడీపీ మహిళా నేతలు

విజయవాడ పశ్చిమ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ బాబు కోసం మేము సైతం అంటూ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని సూచనల మేరకు ఎం ఎస్ బేగ్ సారథ్యంలో.. విజయవాడ పశ్చిమ మహిళ అధ్యక్షురాలు సుఖాశి సరిత ఆధ్వర్యంలో మహిళ విభాగం నేతలు రాజమండ్రిలో భువనేశ్వరి వద్దకు వెళ్ళి తమ యొక్క సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగాసుఖాశి సరిత మాట్లాడుతూ..40 రోజులుగా నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా నిర్బంధించారని, ఎటువంటి ఆధారాలు కూడా చూపించకుండా జైల్లో నిర్బంధించడాన్ని జగన్ యొక్క పిరికిపంద చర్య అని అన్నారు. ఆఖరికి భువనేశ్వరిని కలవడానికి కూడా అనుమతి లేదు అని పోలీసు వారు నోటీసు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దౌర్భాగ్యమైన ప్రభుత్వంలో ఎవరికి రక్షణ లేకుండా పోతుందని ముఖ్యంగా మహిళలకు అసలు రక్షణ లేదని, గంజాయి, మద్యం, మాదక ద్రవ్యాలను విచ్చలవిడిగా విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. రేపు మూలా నక్షత్రం రోజునఅమ్మవారి దయతో చంద్రబాబు నాయుడు విడుదల అవుతారని ఎటువంటి మచ్చలేని నాయకుడిగా జైలు నుంచి బయటికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ నసీమా, పశ్చిమ నియోజకవర్గం అంగన్వాడీ కన్వీనర్ లక్కు శాంతి, కొట్టేటి సరిత,బందారు జ్యోతి, ముర్రి అపర్ణ, షేక్ షకీల,కోసన లక్ష్మి, శానం వాణి,కసింకోట మల్లేశ్వరి,జి జానకి,వరలక్ష్మి, బి రామలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

### కురుబవాండ్లపల్లిలో..

# "బాబుతో నేను , రచ్చబండ" కార్యక్రమాలు

- నియోజకవర్గ ఇంచార్జి బి.కె పార్థసారథి

పెనుకొండ (చైతన్యరథం): మన అభిమాన నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంఛార్జి బి.కె పార్థసారథి అధ్వర్యంలో పెనుకొండ మండలం, కురుబ వాండ్లపల్లి గ్రామంలో "బాబుతో నేను మరియు రచ్చబండ" కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంచారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు గారు ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశారని గుర్తు చేశారు. 2024వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని



గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు, అభిమానులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు ఆవేదనతో ఆగిన మరో గుండె

పోలిశెట్టిపాడు (చైతన్యరథం) : బాబుని అక్రమంగా అరెస్టు చేశారని ఉదయం టిఫిన్ హోటల్ దగ్గర తీవ్ర వాదనలు జరిగాయి. ఆ తరవాత అదే ఆలోచనలతో, ప్రైవేట్ అగ్రికల్చరల్ కంపెనీ లో పనిచేస్తున్న నాగరాజు, పని నిమిత్తం, వ్యవసాయ క్షేత్రం లోకి వెళ్లి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. సమాచారం



తెలుసుకున్న, నియోజకవర్గ ఇంఛార్జి శావల దేవదత్, నాగరాజు ఇంటికి వెళ్ళి, భౌతికకాయానికి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే వారి కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని కలగకేయాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బొల్లిపోగు నాగరాజుకు వయస్సు 38 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు సంతానం (4 ఏళ్ల మరియు 2 ఏళ్ల). దేవదత్‌తో పాటుగా గ్రామ సర్పంచ్ బొల్లిపోగు చిట్టిబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, సీనియర్ నాయకులు ప్రసాద్ రెడ్డి, బీ.సి నాయకులు చల్లారి గణేష్, విజయ్, పోలిశెట్టిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## భగవంత్ కేసరి థియేటర్ వద్ద చంద్రబాబుకు సంఘీభావం తెలియజేసిన మన్నవ మోహన కృష్ణ



- భగవంత్ కేసరి చిత్రం విడుదల సందర్భంగా గుంటూరు నగర వ్యాప్తంగా ఐదు వేల ( 5000) ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన మన్నవ మోహన కృష్ణ

**గుంటూరు (చైతన్యరథం):** ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి చిత్రం విడుదల సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి,ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్,పశ్చిమ నియోజకవర్గ టీడిపి నాయకులు మన్నవ మోహన్ కృష్ణ విద్యానగర్లోని వి ప్లాటినోస్ థియేటర్లో చిత్రాన్ని వీక్షించారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు త్వరగా బయటకి రావాలని మన్నవ మోహన కృష్ణ ఆధ్వర్యంలో థియేటర్ ముందు వందలాది మంది అభిమానులు,టిడిపి నేతలతో "బాబుతో నేను" ప్లకార్డులు పట్టుకొని చంద్రబాబుకి సంఘీభావం తెలియజేసారు. మన్నవ మోహన కృష్ణ అధ్వర్యంలో "బాబుతో నేను అంటూ భగవంత్ కేసరి సినిమాతో కూడిన ఫ్లెక్సీలను గుంటూరు నగర వ్యాప్తంగా ఐదు వేల( 5000) ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమా మంచి కథ,కథనంతో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉందన్నారు.సూపర్ డూపర్ హిట్‌తో బాలయ్య దసరా పర్వదినం ముందే తీసుకువచ్చారన్నారు.అదేవిధంగా చంద్రబాబుకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చి దసరా పర్వదినం అభిమానులను మరింత సంతోషం కలిగిస్తుందని మన్నవ మోహన కృష్ణ అశాభావం వ్యక్తం చేశారు.

## ఆంధ్ర రాష్ట్రం మొత్తం న్యాయం కోసం ఎదురు చూస్తోంది

- ఇది కేవలం చంద్రబాబు నాయుదు కుటుంబానికి జరిగిన అన్యాయం కాదు
- మొత్తం రాష్ట్రానికి, రాష్ట్ర అభివృద్ధికి జరిగిన అన్యాయం
- చంద్రబాబు విషయంలో చివరికి న్యాయమే గెలుస్తుంది
- ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జి పరిటాల శ్రీరామ్



**ధర్మవరం (చైతన్యరథం):** ప్రస్తుతం రాష్ట్రంలో ఎవరి నోట విన్నా. ఎవరిని కదిలించినా న్యాయం కోసం ఎదురుచూస్తున్నామనే మాట వినిపిస్తోందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో ఆయన బాబుతో నేను కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్నారు. స్థానిక టిడిపి నాయ కులతో కలిసి ఇంటింటికి వెళ్తూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంబంధిం చిన కరపత్రాలను అందజేస్తూ ముందుకు సాగారు. వ్యాపారులు, దుకాణాదారులు ఇలా అన్ని వర్గాల వారిని కలిసి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎక్కడ చూసినా చంద్రబాబు విషయంలో ప్రభుత్వం కక్ష సాధింపుకు పాల్పడుతోందని.. ఆయన ఎలాంటి తప్పు చేసి ఉండరన్న అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. కోర్టుల్లో వాయిదాల మీద వాయిదాలు పడుతూ సుమా రుగా 40 రోజులకు పైగా చంద్రబాబు జైల్లో ఉండటం పట్ల ప్రజలు సైతం అవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎక్కడ చూసినా న్యాయం గెలిచి తీరుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇది కేవలం చంద్రబాబు కుటుంబానికో లేక తెలుగుదేశం పార్టీకో జరిగిన అన్యాయం కాదని యావత్ రాష్ట్రానికి జరిగిన అన్యాయమని.. అలాగే అభివృద్ధి కి ఏర్పడిన అడ్డంకి అని పరిటాల శ్రీరామ్ అన్నారు. అయితే కచ్చితంగా చివరకు న్యాయమే గెలుస్తుందని శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు బెయిల్ పై రావాలనుకుంటే ఎప్పుడో జరిగి ఉండేదని కానీ ఆయన ఎలాంటి తప్పు చేయలేదని నిరూపించుకునేందుకే ఇన్ని రోజులు జైల్లో ఉండాల్సి వచ్చిందని అన్నారు.

మరోవైపు 29వ వార్డులో సమస్యలు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే ఇతర నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వర్షాకాలం వస్తే అసలు ఇళ్లలో ఉండే పరిస్థితి కూడా లేదని కాలనీవాసులు చెబుతున్నారన్నారు. శాశ్వత ప్రాతి పదికన కాలనీలో సమస్యలు పరిష్కరించాల్సిన అవస రం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా వీటన్నింటినీ పరిష్కరిస్తామని శ్రీరామ్ అన్నారు.

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు



**ఆదోని (చైతన్యరథం):** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు,రిమాండ్ నుండి ఆరోగ్యంగా విడుదల కావాలని ఆదోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఆదోని టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆదోని నుండి ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి ఉరుకుంద వరకు పాదయాత్ర చేసి అనంతరం ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో ప్రతేక పూజలు చేసిన ఆదోని, మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చన్నబసప్పదని, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు, క్లస్టర్ ఇంచార్జ్ కొట్రెష్ గౌడ్ ,చిలకలదోన ఎల్లారెడ్డి, మైనారిటీసంఘం రాష్ట్ర నాయకులు సాయిబాబా, కురుగోడు, టిప్పుసుల్తాన్, దమ్ములదిన్నె రమేష్ గౌడ్,బాపురం వెంకటరెడ్డి, చుడి శివమూర్తి,ఎరిగేరి బసవరాజు,ఉరుకుంద సర్పంచ్ సురేంద్ర, సిద్దు,రాజబాబు, రామాంజి,బదినెహల్ ఉమేష్ గౌడ్,వీరేష్,తోవి సోమేశ్, వీరుపాక్షి,ఉరుకుంద రవి,జయప్ప, సునీల్,రాజు,ఈరన్న,ఐటీడీపి మంజునాథ్,ఎరిగేరి వీరేష్ మరియు భారీఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బాబు అరెస్టుతో జగన్ రెడ్డి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలు

- జగన్ రాక్షస క్రీడకు త్వరలోనే ముగింపు పలుకుతాం
- సంఘీభావం తెలిపే వారి పై కేసులు పెట్టడం సిగ్గు చేటు
- జగన్ రెడ్డి నియంతృత్వానికి శుభం కార్డు వేస్తాం



**మంగళగిరి (చైతన్యరథం):** రాష్ట్రంలో జగన్ ఆడుతున్న వికృత క్రీడకు త్వరలోనే ప్రజలంతా ఏకమై చెక్ పెట్టబోతున్నారని మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ నాయకుడు, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళగిరి పట్టణ 6వ వార్డు, ఎర్బినగర్ లో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునగపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలతో 41 రోజులుగా చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టారన్నారు. చంద్రబాబు బయటికొస్తే తమకు శంకరగిరి మాన్యాలు తప్పవని జగన్ రెడ్డి గుర్తించారు. అందుకే కేసును ఆలస్యం చేసి చంద్రబాబును జైల్లోనే ఉంచాలని జగన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని అన్నారు. 41 రోజులుగా ఒక్క ఆధారం కూడా కోర్టులకు చూపించలేదని జగన్ రెడ్డి వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని, పోలీసులను పావులా వాడుకుంటున్నారన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో డాక్టర్ల నివేదికను కుటుంబసభ్యులకు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి జగన్ రెడ్డి పొందుతున్న వికృతానందం ఎన్నో రోజులు ఉండదని గుర్తుంచుకో అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, రాష్ట్ర సాధికార సమితి ( కృష్ణ బలిజ) సభ్యులు అన్నం నాగబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఖొన్నాదుల వెంకట రామాంజనేయులు ,పొట్టబత్తుల నరసింహారావు, బందారు మణికంఠ, తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ పునరావాస మండలిగా తయారైన కాణిపాక దేవస్థానం పాలక మండలి

- ఉభయ దారుల్ని కనీసం గుర్తించక పోవడం విడ్డూరం
- స్వామివారి నగలు, చరస్థిరాస్తులు, ఫిక్సిడ్ డిపాజిట్లు, వివరాలు శ్వేతపత్రం రూపంలో బయట పెట్టండి
- టీడీపీ నాయకుల డిమాండ్



**తిరుపతి (చైతన్యరథం):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూధర్మిక క్షేత్రం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి పాలకమండలి పూర్తిగా రాజకీయ పునరావాస మండలిగా తయారయ్యిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అగ్రహం వ్యక్తం చేశారు. 16వ తేదీన జీవో నెంబర్ నెంబర్ 945 ద్వారా సంబంధం లేనటువంటి వారిని దాదాపు 8 మందిని పాలకమండలి సభ్యులుగా నియమించడం ఘోరం.ఉబయదరులను కనీసం గుర్తించకపోవడం, దేవస్థానానికి భూముల్ని, ఆస్తులు, ధారార్థత్వం చేసిన ఉభయ దారుల్ని కించపరచడమే అవుతుందన్నారు. దేవస్థానం కోసం, దేవాలయ అభివృద్ధి కోసం, భక్తుల సౌకర్యం కోసం ఎన్నో ఎకరాల భూముల్ని ఆస్తుల్ని దారాదత్తం చేసిన ఉభయదారులకు కనీసమైనటువంటి గుర్తింపు ఇవ్వకుండా, పాలకమండలి లో దాదాపు 8 మందిని ఇతర జిల్లాల వారికి అవకాశం కల్పించడం జరిగింది. అదేవిధంగా కాణిపాక పాలకమండలిలో కేవలం ఒకరు ఇద్దరు ఉభయ దారులు మాత్రం చోటు కల్పించి, ఇతర నియోజకవర్గానికి చెందిన వారిని కూడా పాలక మండలంలో ఏర్పాటు చేయడం నియమించడం జరిగింది.

గతంలో సమీ పంలో ఉన్న తవనంపల్లి మండలానికి చెందిన వారికి ,ఇతర పక్కన ఉన్నటువంటి మండలానికి చెందినవారికి పాలకమండలి సభ్యులుగా నియమిస్తే రచ్చ చేసినటువంటి నాయకులు ఈరోజు ఎక్కడ దాక్కున ఉన్నారని సూటిగా ప్రశ్నించారు? అదేవిధంగా దేవాలయానికి సంబంధించినటువంటి ఫిక్స్ డిపాజిట్లు, స్వామివారి ఆస్తులు, నగలు, భూములు వివరాలు శ్వేత పత్రం రూపంలో బయట పెట్టమని అనేకసార్లు భక్తులు ,ప్రజాసంఘాల తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. దేవాలయం అధికారులు కానీ, దేవదాయ శాఖ అధికారులు కానీ, ఎమ్మెల్యే గాని పట్టించుకున్నటువంటి దాఖలాలు లేవు.

ఈ యొక్క పాలక మండలిని చూసిన తర్వాత భక్తుల యొక్క మనోభావాలు పూర్తిగా గాయపడింది. ధార్మిక క్షేత్రంను.. రాజకీయ క్షేత్రంగా మార్చేశారు. దేవాలయంలో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చడం చాలా దురదృష్టకరం. ఈ యొక్క పాలక మండల్ సభ్యులు యొక్క చరిత్ర, వాళ్ళ యొక్క ఘనత, మొత్తం కూడా భక్తులకి శ్వేతపత్రం రూపంలో తెలియజేయవలసిన అవసరం ఉంది. ఒకపక్క దేవాలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు లేకుండా భక్తులు ఉండేటువంటి గెస్ట్ హౌస్‌లో కనీస వసతులు లేకుండా ఉంటే ఫిక్స్ డిపాజిట్ రూపంలో ఉన్నటువంటి డబ్బుల్ని ఇష్టానుసారం తీసి కాంట్రాక్టర్లకి దారాదత్తం చేయడం ఘోరం.పాలక మండలి ఏర్పాటులో ఉభయదారులను నిర్లక్ష్యం చేయడం చాలా దురదృష్టకరం. ఉభయ దారుల యొక్క ప్రతిష్టని, వారి యొక్క త్యాగాల్ని దేవదాయ శాఖ అధికారులు గుర్తించకపోవడం విడ్డూరం.

కేవలం అర్చకులని, కాంట్రాక్ట్ సిబ్బందిని, వేధించడానికి ఈ రెండు సంవత్సరాల పాలక మండలి యొక్క కాలవ్యవధి సరిపోయింది. మళ్లీ కొత్త పాలక మండలి లో అసలు సంబంధం లేని వ్యక్తుల్ని పాలకమండలంలో వేసి, దేవాలయానికి భూముల్ని, ఆస్తుల ,దారాదత్తం చేసిన ఉభయ దారుల్ని పక్కకు పెట్టడం చాలా దురదృష్టం .ఇప్పటికైనా ఉభయ దారుల్ని గౌరవించాలని , దేవాలయాన్ని కాపాడాలని స్వామివారి యొక్క ఫిక్స్ డిపాజిట్ ,ని నగలను, చెరసిరాస్తుల యొక్క వివరాలను భక్తులకు తెలియజేయాలని అన్నారు. ఈ యొక్క పత్రిక విలేకరుల సమావేశంలో టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్ ,బీసీ సెల్ నాయకుడు వినాయక, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జైపాల్, టిఎన్టియుఎస్ నాయకుడు రవి పాల్గొన్నారు.

## సామాజిక బస్సు యాత్ర కాదు..
## సామాజిక విద్రోహ యాత్ర

- రాష్ట్రాభివృద్ధికి సమాధి కట్టిన వైసీపీకి బస్సు యాత్ర చేసే హక్కు ఎక్కడిది?
- బీసీల గొంతు కోసిన జగన్ రెడ్డి పాలనకు సమాధి కట్టడం తథ్యమన్న వీరంకి వెంకట గురుమూర్తి



విజయవాడ (చైతన్యరథం) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కోత కోసి 16,800 మందికి పదవు లు దూరం చేశారు. 75వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. కార్పొరేషన్లు నిర్వీర్యం చేశారు. ఛైర్మన్లు కూర్చోడానికి కుర్చీలు కూడా లేకుండా చేశారు. యూనివర్శిటీ వీసీలుగా ఉన్న బీసీలను బెదిరించి రాజీనామాలు చేయించి, సొంత వారిని నియమించు కున్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే 30కి పైగా పథకాలను రద్దు చేసిన జగన్ రెడ్డి అండ్ మాఫియాకు బీసీల గురించి మాట్లాడే అర్హత ఉందా అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారసమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ప్రశ్నించారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

సామాజిక ద్రోహానికి, సామాజిక విద్రోహానికి పాల్పడిన జగన్ రెడ్డి బస్సు యాత్ర చేసే నైతిక అర్హత ఉందా అని నిలదీశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను సొంత కాళ్లపై నిలబెట్టేందుకు చంద్రబాబు తాపత్రయపడితే, వారికి బిచ్చం వేసినట్లు చిల్లర వేస్తూ ఓటు బ్యాంకుగా జగన్ రెడ్డి మార్చుకునే కుట్ర చేస్తున్నారు. బీసీలను ఉద్ధరించామంటున్న జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి లాంటి వారు.. రాష్ట్రంలోని ఏ బీసీ మంత్రికి అయినా స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కు ఉందా? ఐదు జోన్లకు ఐదుగురు రెడ్లను నియమించి పెత్తనం చెలాయించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీసీలు సలహాదారులుగా పనికిరారు అని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా చెప్పడం వాస్తవం కాదా? నాలుగేళ్లలో 70 మంది బీసీలను హత్య చేశారు. 3వేల మందిపై దాడులు, దౌర్జన్యాలకు తెగబడ్డారు. బీసీ వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య అనే చేనేత కారుడిని చంపి బీసీల శవాలపై ఎదిగిన జగన్ రెడ్డి బీసీల ఉద్ధారకుడా? బీసీలకు రాజ్యాధికారం కల్పించింది, రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా గుర్తింపు ఇచ్చింది, అభ్యున్నతి కల్పించింది తెలుగుదేశం పార్టీ మాత్రమే. 2024 ఎన్నికల్లో జగన్ రెడ్డి పార్టీకి సమాధి కట్టేది కూడా బీసీలేనని గుర్తుంచుకో అని గురుమూర్తి హెచ్చరించారు.

## కేఆర్ఎంబీ కార్యాలయాన్ని
# విజయవాడలోనే ఏర్పాటు చేయాలి

- కేంద్ర జలశక్తి శాఖా మంత్రికి ఆళ్ళ విజ్ఞప్తి



విజయవాడ (చైతన్యరథం) : కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈ నెల మొదటి వారంలో కేఆర్ఎంబీ చైర్మన్ ఎస్ శివనందన్ కుమార్ కు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ లేఖ రాసిన నేపథ్యంలో దీనిపై కేంద్ర జల శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో గురువారం ఈ మెయిల్ ద్వారా వినతి పత్రం పంపించారు. కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు, ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి పంపించిన ఈ వినతి పత్రంలో కృష్ణా బేసిన్ లోని రైతులకు జరగనున్న నష్టం, అధికారులకు ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. అనంతరం ఇదే విషయమై విజయవాడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం కృష్ణానది యాజమాన్య బోర్డు ఏర్పడిందన్నారు. దీని ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయడానికి కేంద్ర జలశక్తి శాఖ అండర్ సెక్రటరీ ఆదేశాలకను గుణంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018 జనవరిలో ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భవనాలను కూడా పరిశీలించారన్నారు. అలాగే వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2020 జూన్ లో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయవాడలోనే కేఆర్ఎంబీ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కి లేఖ రాస్తూ దాని ప్రతిని కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శికి పంపించారన్నారు. అలాగే 2019 నవంబర్ లోను, 2020 ఆగస్టులోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ విజయవాడలోనే కేఆర్ఎంబీ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్ర జలశక్తి శాఖకు లేఖ రాశారన్నారు. 2020 అక్టోబర్ లో కేంద్ర జనశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేఆర్ఎంబీ కార్యాలయం ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో ఏర్పాటు చేసే విషయమై రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు చర్చించారన్నారు. ఇదిలా ఉండగా వీటికి విరుద్ధంగా 2020 డిసెంబర్ లో కేఆర్ఎంబీ కార్యాలయాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయగా, దీని మీద 2021 జనవరిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ హైదరాబాద్ నుంచి విశాఖపట్నం 618 కిలోమీటర్లు దూరంలో ఉందని, కృష్ణ బేసిన్ కు అవతల గోదావరి బేసిన్ ను కూడా దాటి ఉన్నదని లిఖితపూర్వకంగా అభ్యంతరం వ్యక్తం చేసిందన్నారు. రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూడా విజయవాడలోనే కేఆర్ఎంబీ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ చెప్పిన మీదటే తాము అంగీకారం తెలిపామని, విశాఖపట్నం తరలింప దానికి తాము వ్యతిరేకమని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలోనే విశాఖ లేనప్పుడు మన రాష్ట్రానికి హక్కుగా దక్కిన కృష్ణానది యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఎలా ఏర్పాటు చేస్తారని ఆళ్ల ప్రశ్నించారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజీ కింద ఉమ్మడి కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాల్లో 30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. విజయవాడ పట్టణం కృష్ణ నది ఒడ్డున రైల్, రోడ్డు, విమాన సౌకర్యం కలిగి ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ ప్రభుత్వ అధికారులు, ఆయకట్టుదారులు, నీటి సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను కేఆర్ఎంబీ దృష్టికి తీసుకురావడానికి విజయవాడ అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందన్నారు.

ఇన్ని సానుకూల అంశాలు ఉన్న విజయవాడలో కాకుండా కృష్ణా డెల్టా కు 400 కిలోమీటర్లు, ఎన్ఎస్పీకి 700 కిలోమీటర్లు, శ్రీశైలం కు 800 కిలోమీటర్లు దూరంగా గోదావరి బేసిన్ అవతల ఉన్న విశాఖపట్నంలో మూడు రాజధానుల్లో భాగంగా కార్యనిర్వాహక రాజధాని నెపంతో కేఆర్ఎంబీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో కేంద్ర జలశక్తి శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య జరిగిన నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని, విజయవాడలోనే కేఆర్ఎంబీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర జల శక్తి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీని ప్రతులను కేఆర్ఎంబీ చైర్మన్ ఎస్. శివ నందన్ కుమార్, కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి పంపి ఈ విషయంలో జోక్యం చేసుకొని ఆంధ్ర రైతుల నీటి హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ లు సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర సమాఖ్య కార్యవర్గ సభ్యులు తుమ్మల లక్ష్మణరావు, మాదాల నరేంద్ర, తుమ్మల నాగేశ్వరరావు (ఏలూరు జిల్లా), గుండపునేని శ్రీనివాసరావు (కృష్ణాజిల్లా), వేగినేటి గోపాలకృష్ణమూర్తి, దొండపాటి భాస్కరరావు, జంగా చెంచు రెడ్డి (ఎన్టీఆర్ జిల్లా), ఉప్పలపాటి చక్రపాణి (బాపట్ల జిల్లా), అంకాళ్ళ ప్రభుదాసు (గుంటూరు జిల్లా) తదితరులు పాల్గొన్నారు.

# మానవ రూపంలోని రాక్షసుడు జగన్ రెడ్డి

- ప్రత్యర్థుల్ని హింసించి ఆనందించే క్రూరమనస్తత్వం జగన్ రెడ్డిది
- పామర్రులో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమం

పామర్రు (చైతన్యరథం): కథల్లో చదువుకున్న రాక్షసులకు, ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్ రెడ్డికి ఏమాత్రం తేడా లేదు. ప్రజల్ని, ప్రత్యర్థుల్ని వేధించి, హింసించి నాడు రాక్షసులు ఆనందిస్తే, నేడు జగన్ రెడ్డి అంతకు మించిన క్రూరత్వంతో వ్యవమరిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడని పామర్రు ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా హెచ్చరించారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పామర్రు నియోజకవర్గం తోట్లవల్లూరు మండలం పాములలంక గ్రామంలో 'బాబుతో నేను' కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబుపై కేసు నమోదు చేయడం తప్ప, ఒక్క కేసులో కూడా రూపాయి చంద్రబాబుకు చేరిందన డానికి ఆధారం చూపలేకపోయారు. నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధిని ప్రశ్నార్థకం చేసి, కేవలం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్ని హింసించడం, తెలుగుదేశం పార్టీ నాయకుల్ని ఇబ్బంది పెట్టడమే ధ్యేయంగా నడుచుకున్నారు. ఇప్పుడు ఏమీ లేని కేసులో చంద్రబాబును అరెస్టు చేసి, ఆయన ఆరోగ్యంపై డాక్టర్లు ఇచ్చిన నివేదికలను కూడా దాచిపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారు.



కుట్రలు చేసే జగన్ రెడ్డికి ప్రజలంతా కలిసి కట్టుబట్టలతో రాష్ట్రం నుండి తరిమికొట్టడం తథ్యమని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పాముల ప్రకాష్ రావు ,పాముల శ్రీనివాసరావు , పాముల కోటేశ్వరావు , మోటూరి వినోద్ కుమార్, చింతగుంట సుబ్బయ్య, పాముల శ్రావంత్ ,పాముల రాజు, పాముల శేషగిరి, పిల్లి సోమేశ్వరరావు ,వల్లూరు కిరణ్, వల్లూరు కుమార్, బొడ్డు నితీష్, పాముల సుధాకర్,స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా టీడీపీప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్‌కి నరసరావుపేటలో గల పువ్వాడ హాస్పిటల్ నందు శస్త్రచికిత్స జరిగింది. ఆయనను హాస్పిటల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీపి ఇంచార్జి డాక్టర్ అరవింద్ బాబుతో కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ నాయకులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం ధర్మవరం కాగడాల ప్రదర్శన



నెల్లూరు (చైతన్యరథం): టీడీపి బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా నిర్బంధించి నేటికి 41 రోజులు నిరసనగా ధర్మవరం సుబ్బారావు భారీ కాగడాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, తెదేపా నాయకులు , మహిళలు , కార్యకర్తలు ,భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ధర్మవరం మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యవాదులంతా చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నా.. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాన్ని ఎండగడుతున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. నాలుగేళ్ల నరకం , అభివృద్ధి సూన్యం సిగ్గులేని ప్రభుత్వం. తాడేపల్లి కొంపలో కూర్చుని కబుర్లు చెబుతారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం పై వైసీపీ రౌడీలు దాడి చేసి నేటికి రెండేళ్లయ్యింది. దాడి దృశ్యాలు, కార్ల నంబర్లతో సహా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎవడికీ శిక్ష పడలేదు. ఒక వైపు మా అధినేత బాబుగారి అక్రమ అరెస్టు మరోవైపు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసు నిర్బంధం తీవ్రమైంది.

జగన్ రెడ్డి కక్ష చూసారా! చంద్రబాబు పై అవినీతి నిరూపించలేక ముప్పుతిప్పలు పడుతున్న జగన్ సర్కార్ , రిమాండ్ పేరుతో బాబుని హింసకు గురిచేస్తున్నారు. నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపేందుకు రాజమహేంద్రవరానికి ఎవరూ రావద్దంట. అలా ఆమెను కలిసేందుకు వెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారంట. ఈ సైకో జగన్ కు ముడి కాలం వచ్చింది. ఇంతలా పగబట్టిన జగన్ ను జనం ఛీకొడుతున్నారు. అక్రమ అరెస్టుల అంధకారం తొలగిపోతుంది. నారాచంద్రబాబు నాయుడు స్వచ్ఛమైన వెలుగులా , మచ్చలేని చంద్రుడిలా బయటకి వస్తారు.

## మోసపూరిత హామీలతో

# మభ్యపెడుతున్న కాంగ్రెస్ : అమిత్ షా

రాయ్‌పూర్ : కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతుందని, ఎన్నికల హామీలను ఆ పార్టీ ఎన్నడూ నెరవేర్చదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కొండగావ్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ఎన్నడూ ఎలాంటి చర్యలు చేపట్టలేదని, నెరవేర్చని హామీలతో వారిని మోసగిస్తుందని ఆరోపించారు. నక్సలిజంను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో చత్తీస్‌గఢ్‌లో నక్సలిజం పెరిగిందని, కానీ గతంలో బీజేపీ పాలనలో నక్సలిజాన్ని ఏకంగా 70 శాతం తగ్గించగలిగామని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే నక్సల్స్ సమస్యను రూపుమాపుతామని, బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూపేష్ బాఘెల్ మద్యం షాపులు ఓపెన్ చేయడం, స్కాముల్లో మునిగితేలడం, బొగ్గు కుంభకోణానికి తెరలేపడం మినహా



ప్రజలకు చేసిందేమీ లేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో మహదేవ్ యాప్ వంటి అవినీతి, కుంభకోణాలు లెక్కకు మిక్కిలిగా చోటుచేసుకున్నాయని మండిపడ్డారు.

# వందేభారత్ తరహాలో ర్యాపిడ్ ఎక్స్ సర్వీసులు..

ఢిల్లీ : భారతీయులకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలు అందుబాటులోకి తెచ్చింది ఇండియన్ రైల్వేస్.. రైలు ప్రయాణం మరింత సులభతరం చేసేందుకు హైస్పీడ్ రాపిడ్ ఎక్స్‌రైలు ప్రారంభం కానున్నది. గంటకు 160 కి.మీ వేగంతో ప్రయాణించే ఈ రైలులో పలు అత్యాధునిక వసతులు ఉన్నాయి. ఇందుకోసం రూపుదిద్దుకున్న ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్‌ఆర్‌టీఎస్) కారిడార్‌ను ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సాహిబాబాద్- దుహై డిపో మధ్య 17 కి.మీ దూరం గల ప్రాధాన్య కారిడార్‌లో తొలి రాపిడ్ ఎక్స్' రైలు సేవలను పచ్చ జెండా ఊపి ప్రారంభిస్తారు. శనివారం (అక్టోబర్ 21) నుంచి ప్రయాణికులకు 'ర్యాపిడ్ ఎక్స్' రైలు సేవలు అందుబాటులోకి వస్తాయి. ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ ఆర్‌ఆర్‌టీఎస్ కారిడార్ పరిధిలో ఐదు స్టేషన్ల మీదుగా 'ర్యాపిడ్ ఎక్స్' రైలు సేవలు ప్రారంభం అవుతాయి. పూర్తిగా ఎయిర్ కండిషన్డ్‌గా ఉండే ర్యాపిడ్ ఎక్స్ రైళ్లలో ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని పలు ఫీచర్లు కల్పించారు. ప్రతి రైలులోనూ 2జ2 లేఅవుట్‌లో సీట్లు, నిలబడటానికి విశాలమైన ప్రదేశం, లగేజ్ ర్యాక్‌లు, సీసీటీవీ కెమెరాలు ఉన్నాయి. అలాగే ఎమర్జెన్సీ డోర్ ఓపెనింగ్



మెకానిజం, ల్యాప్ టాప్ లేదా మొబైల్ చార్జింగ్ పాయింట్లు, డైనమిక్ రూట్ మ్యాప్‌లు, ఆటో కంట్రోల్ యాంబియెంట్ లైటింగ్ సిస్టమ్, హీటింగ్ వెంటిలేషన్, ఎయిర్ కండీషనింగ్ సిస్టమ్ తదితర వసతులు ఉన్నాయి.

మెట్రో రైలు సర్వీసుల మాదిరిగానే ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ ర్యాపిడ్ ఎక్స్ రైలు సర్వీసులు అందిస్తాయి. ప్రతి 15 నిమిషాలకో రైలు నడుస్తుంది. ఆరు కోచ్‌లు ఉన్న ఈ రైలులో 1700 మంది ప్రయాణం చేయొచ్చు. స్టాండర్డ్, ప్రీమియం కోచ్‌లు ఉంటాయి. స్టాండర్డ్ కోచ్‌ల్లో 72, ప్రీమియం కోచ్‌ల్లో 62 మంది కూర్చోవచ్చు. స్టాండర్డ్ కోచ్ టికెట్ ధర కనీసం రూ.20, గరిష్టం రూ.50గా నిర్ణయించారు. ప్రీమియం కోచ్ లో కనీసం రూ.40, గరిష్టం రూ.100 గా నిర్ణయించారు. మహిళలకోసం ప్రతి రైలులో ఒక కోచ్ అదీ ప్రీమియం కోచ్ పక్కనే ఉండేలా డిజైన్ చేశారు. ప్రతి కోచ్ లోనూ మహిళలు, సీనియర్ సిటిజన్లకు సీట్లు రిజర్వు చేశారు. ప్రతి ప్రీమియం కోచ్ లోనూ ప్రయాణికులకు సహకరించేందుకు ఒక అసిస్టెంట్‌ను ఏర్పాటు చేశారు. ప్రీమియం కోచ్‌ల్లో వెనక్కి వాలి కూర్చునేలా సీట్లతోపాటు కోట్ హుక్స్, మ్యాగజైన్ హోల్డర్లు, ఫుట్ రెస్ట్ తదితర అదనపు ఫీచర్లు ఉన్నాయి. మీరట్-ఢిల్లీ వెళ్లే తొలి రైలు, ఢిల్లీ-మీరట్ వెళ్లే చివరి రైలు ప్రీమియం కోచ్ లతో ఉంటాయి. వీటిల్లోకి ప్లాట్ ఫామ్ ప్రీమియం లాంజ్ ద్వారా వెళ్లొచ్చు. లాంజ్‌ల్లో సౌకర్యవంతమైన కుషన్ సీట్లు ఏర్పాటు చేశారు. స్నాక్స్, డ్రింక్స్ కొనుక్కోవచ్చు.

# రైలు పాంట్రీలో ఎలుకల విహారం.. వైరలవుతున్న వీడియో

రైళ్లలో అందించే ఆహార పదార్థాల నాణ్యత గురించి ఏదో ఒక వివాదం తరచూ నెలకొంటూనే ఉంటుంది. ఆహారం సరిగా లేదని, రైల్వే పాంట్రీ అపరిశుభ్రంగా ఉందంటూ ప్రయాణికులు తరచూ కంప్లెయింట్స్ చేస్తుంటారు. అయితే, రైలు కిచెన్‌లో ఎలుకలు తిరగడం ఇప్పుడు కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మంగిరీశ్ టెండూల్కర్ అనే వ్యక్తి అక్టోబర్ 15వ తేదీన తన కుటుంబంతో కలిసి 11099 ఎల్‌టీటీ ఎంఏఓ ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణించాడు. ఆ సమయంలో రైలు వంట గదిలో కొన్ని ఎలుకలు తిరగడం గమనించాడు. వెంటనే ఆ దృశ్యాలను తన మొబైల్ ఫోన్‌లో బంధించి.. సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఆ వీడియోలో ఎలుకలు వంట గది మొత్తం తిరుగుతూ.. అక్కడున్న పాత్రల్లోని ఆహారాన్ని తింటూ కనిపించాయి. రైలు పాంట్రీ లో 6 నుంచి 7 ఎలుకలు తిరుగుతున్నాయంటూ ఆ వీడియోకు క్యాప్షన్ జోడించాడు. ఈ ఘటనపై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌కి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.ఈ సంఘటనపై ఐఆర్‌సీటీసీ స్పందించింది.

ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిపింది. రైళ్లో కిచెన్ పరిశుభ్రంగా ఉంచేలా సిబ్బందికి అవగాహన కల్పించినట్లు పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చింది.



## రిజిస్ట్రేషన్ శాఖకు ఒక్క రోజే 180 కోట్ల ఆదాయం



చెన్నై: తమిళనాడులోని రిజిస్ట్రేషన్ శాఖకు బుధవారం ఒక్క రోజే 180 కోట్ల ఆదాయం వచ్చింది. అక్టోబర్ 18వ తేదీన భారీ స్థాయిలో ఆ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు జరిగాయని, దాని వల్ల ఆ ఆదాయం వచ్చినట్లు తమిళనాడు సర్కార్ తెలిపింది. శుభముహూర్తం రోజుల్లో ఎక్కువ శాతం డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరుగుతుందని, ఆ రోజుల్ని ప్రజలు మంగళకరమైనవిగా భావిస్తారని, దాని వల్లే టైమ్ స్లాట్ బుకింగ్ కోసం అదనపు టోకెన్లను జారీ చేశామని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రీ బుకింగ్ రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు అదనపు టోకెన్లు ఇచ్చినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

దాని వల్లే బుధవారం రోజున 180 కోట్ల ఆదాయం వచ్చినట్లు ప్రభుత్వం చెప్పింది. అక్టోబర్ 20వ తేదీన కూడా శుభముహూర్తం ఉందని, ఆ రోజు కోసం కూడా అదనపు టోకెన్లతో పాటు తాత్కాల్ టోకెన్లు జారీ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. భూమి, అపార్ట్‌మెంట్ల కొనుగోలు, అమ్మకాలతో పాటు పెళ్లి రిజిస్ట్రేషన్ల కోసం ఎక్కువ డాక్యుమెంట్ వర్క్ జరుగుతుంది.

## హైకోర్టులో రాష్ట్ర మంత్రికి ఎదురుదెబ్బ



చెన్నై: తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టైన సెంథిల్ బాలాజీ తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ రోజు వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయచంద్రన్ బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చారు. ఇప్పటికే పిటిషనర్ సోదరుడు పరారీలో ఉండడం, బెయిల్ ఇస్తే బాలాజీ సాక్షులను ప్రభావితం చేసే అవకాశాలు కూడా ఉండడంతో చివరకు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. గతంలో అన్నాడీఎంకే హయాంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న సెంథిల్ బాలాజీ.. ఆ సమయంలో ఉద్యోగాల విషయంలో నగదు కుంభకోణానికి పాల్పడ్డారని ఆయనపై ఆరోపణలున్నాయి. దీంతో ఉద్యోగాల విషయంలో నగదు కుంభకోణంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జూన్ 14న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బాలాజీని అరెస్టు చేసింది. అరెస్ట్ చేసిన వెంటనే ఆయనకు ఛాతి నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలించారు. కావేరి ఆసుపత్రిలో బాలాజీకి బైపాస్ సర్జరీ కూడా జరిగింది. అనంతరం జూలై 17న పుఝల్ సెంట్రల్ జైలులోని జైలు ఆసుపత్రికి తరలించారు. అయితే తాను 100 రోజులకు పైగా జైలులో ఉన్నానని, విచారణకు కూడా సహకరించారని బెయిల్ దరఖాస్తులో బాలాజీ పేర్కొన్నారు. ఇప్పటివరకు పిటిషనర్ కానీ, అతని కుటుంబసభ్యులు కానీ సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించినట్టు ఫిర్యాదు కూడా రాలేదని సెంథిల్ బాలాజీ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కానీ పిటిషనర్ సోదరుడు పరారీలో ఉండడం, దీంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశాలు కూడా ఉంటాయని నమ్మిక కోర్టును ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# ముగ్గురు పిల్లలకు కొత్త జీవితం ఇచ్చిన.. ఐదు రోజుల శిశువు



అహ్మదాబాద్ : బ్రెయిన్ డెడ్ అయిన ఐదు రోజుల శిశువు తన అవయవాలతో ముగ్గురు పిల్లలకు కొత్త జీవితం ఇచ్చింది. శిశువు కాలేయాన్ని తొమ్మిది నెలల చిన్నారికి, రెండు కిడ్నీలను ఇద్దరు పిల్లలకు ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 13న ప్రైవేట్ ఆసుపత్రిలో పండంటి బాబుకు చేతన జన్మనిచ్చింది. అయితే ఆ దంపతుల సంతోషం కొన్ని గంటలే నిలిచింది. పసిబాబులో ఎలాంటి కదలిక లేదని డాక్టర్లు తెలిపారు. దీంతో మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆ శిశువును వెంటిలేటర్‌పై ఉంచారు. బాబు బతికే అవకాశం లేదని వైద్యులు చెప్పారు. ఐదు రోజుల శిశువు బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు. కాగా, ఎన్జీవో సంస్థ జీవన్‌దీప్ అవయవ దానం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ విపుల్‌కు ఈ విషయం తెలిసింది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్‌తో కలిసి ఆ శిశువు తల్లిదండ్రులైన చేతన, హర్షాను ఆయన కలిశారు. బ్రెయిన్ డెడ్ అయిన పసి బాబు అవయవాలు దానం చేయాలని కోరారు. చివరకు వారిని ఒప్పించారు. ఈ నేపథ్యంలో పీపీ సవానీ ఆసుపత్రి వైద్యులు బుధవారం శిశువు శరీరం నుంచి రెండు మూత్రపిండాలు, రెండు కార్నియాలు, కాలేయం, ప్లీహాన్ని సేకరించారు. సంబంధిత అవయవాల బ్యాంకులకు వాటిని తరలించారు. మరోవైపు ఢిల్లీకి తరలించిన శిశువు కాలేయాన్ని తొమ్మిది నెలల చిన్నారికి విజయవంతంగా అమర్చారు. అలాగే శిశువు రెండు మూత్రపిండాలు 13, 15 ఏళ్ల పిల్లలకు ట్రాన్స్‌ప్లాంట్ చేయడంతో వారికి కొత్త జీవితం ఇచ్చాయని డాక్టర్లు గురువారం తెలిపారు.

గాజాకు అండగా అమెరికా..

# రూ.832 కోట్ల మానవతా సాయాన్ని ప్రకటించిన బైడెన్

20 మానవతా సహాయ ట్రక్కులను అనుమతించడానికి అంగీకరించిన ఈజిప్టు..

ఇజ్రాయెల్ దాడులతో గాజా ప్రాంతమంతా ధ్వంసమైంది. అక్కడి పాలస్తీనా ప్రజల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. లక్షలాది మంది నిరాశ్రయులై ఆకలితో అలమటిస్తూ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. తినడానికి తిండి, తాగేందుకు నీరు సైతం లేక గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో నివసిస్తున్న పాలస్తీనా ప్రజల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక ప్రకటన చేశారు. గాజా, వెస్ట్‌బ్యాంక్‌కు 100 మిలియన్ డాలర్ల మానవతా సాయాన్ని ప్రకటించారు. అయితే, బాధితులకు సాయం చేసేందుకు గాజాలోకి ప్రవేశించాలంటే గాజా-ఈజిప్ట్ సరిహద్దులో ఉన్న రఫా సరిహద్దు క్రాసింగు దాటాల్సి ఉంటుంది. అయితే, దీన్ని ఈజిప్ట్ మూసివేసింది. ఈ నేపథ్యంలోనే బైడెన్.. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్ సిసితో చర్చించడంతో రఫా బార్డర్ క్రాసింగ్ తెరిచేందుకు ఆయన అంగీకరించారు. దీంతో గాజాకు సాయం చేయడానికి మార్గం సుగమమైంది. ఈ విషయంపై జో బైడెన్ మీడియాతో మాట్లాడారు. “ఈజిప్ట్ అధ్యక్షుడితో మాట్లాడాను. రఫా బార్డర్ తెరిచి మానవతా సాయం కింద ఇచ్చే సామగ్రితో కూడిన దాదాపు 20 ట్రక్కులను గాజాలోకి పంపించడానికి ఒప్పుకొన్నారు”అని తెలిపారు. ఈ మేరకు అమెరికా శ్వేతసౌధం కూడా ప్రకటన విడుదల చేసింది.

ఇరు వర్గాల మధ్య భీకర పోరు నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన 10లక్షల మందికి పైగా ప్రజలకు, యుద్ధ ప్రభావిత పాలస్తీనియన్లకు తాము చేసిన ఈ సాయం ఉపయోగపడుతుందని బైడెన్ పేర్కొన్నారు. హమాస్ లేదా ఇతర తీవ్రవాద సంస్థలకు కాకుండా అవసరమైన ప్రజలకు ఈ సాయం చేరేలా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను ఒక సందేశంతోనే ఇజ్రాయెల్‌కు వెళ్లానని... ఆ దేశం ఒంటరి కాదంటూ అంతకముందు మరో ట్వీట్ చేశారు. అమెరికా ఉన్నంత కాలం ఇజ్రాయెల్‌కు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. అలాగే, మెజారిటీ పాలస్తీనా ప్రజలకు హమాస్‌తో అసలు సంబంధం లేదని పేర్కొన్నారు.

హమాస్ దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ గాజా స్ట్రిపైపై విరుచుకుపడుతోంది. దీంతో అక్కడ నివసిస్తున్న పాలస్తీనా పౌరులు సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇజ్రాయెల్ నియంత్రణలో ఉన్న సరిహద్దుల్ని ఆ దేశం



మూసివేయగా.. రఫా బార్డర్ క్రాసింగ్ ద్వారా ఈజిప్టు వెళ్లే దారిని పాలస్తీనా ప్రజలు ఎంచుకుంటున్నారు. దీంతో గాజా ప్రజలు తమ దేశంలోకి ప్రవేశించి స్థిరపడే అవకాశముందని, అలాగే ఉగ్రవాదులు తమ దేశంలోకి చొరబడే ప్రమాదముందని రఫా బార్డర్ క్రాసింగ్ను ఈజిప్ట్ మూసివేసింది. తాజాగా జో బైడెన్ జరిపిన చర్చలతో ఈజిప్ట్ ఈ మార్గాన్ని తెరిచేందుకు ఒప్పుకుంది. దీంతో అమెరికా మాత్రమే కాదు, అంతర్జాతీయ సంస్థలు గాజాకు సాయం చేయడానికి మార్గం లభించినట్లయింది. ఇప్పటికే మానవతా సాయం కింద సామగ్రితో కూడిన వందలాది ట్రక్కులు రఫా సరిహద్దు వద్ద బారులుతీరి ఉన్నాయి.

# ప్రపంచవ్యాప్తంగా 100 మందికి పైగా కళాకారులు పాలస్తీనియన్లకు సంఘీభావం



ఇజ్రాయెల్ అక్రమణను ప్రతిఘటిస్తున్న పాలస్తీనియన్లకు సంఘీభావంగా ప్రపంచవ్యాప్తంగా 100 మందికి పైగా కళాకారులు, సాంస్కృతిక కార్యకర్తలు ఒక లేఖపై సంతకం చేశారు. వర్ణవివక్షను నిరసిస్తూ, పాలస్తీనా ప్రజల న్యాయమైన కారణాన్ని, అక్రమణ, అణచివేతకు వ్యతిరేకంగా వారి ప్రతిఘటనను తెలియజేయడానికి కళాకారులుగా మా స్వరాన్ని, కళలను అభ్యాసాలను ఉపయోగించాల్సిన ప్రత్యేక బాధ్యత మాకు ఉంది” అని లేఖలోని వ్రాశారు. “పాలస్తీనా ప్రజలను విధ్వంసం చేయడంలో స్వార్థ ఆసక్తి ఉన్నవారు చేసే భారీ తప్పుడు సమాచార ప్రచారాలను ప్రతి మలుపులో సవాలు చేయడానికి మా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడానికి మేము కట్టుబడి ఉన్నాము. సంతకం చేసిన వారిలో రాక్‌స్టార్ రోజర్ వాటర్స్, R&B గాయకుడు కెహ్లానీ, బ్లాక్ పాంథర్ కళాకారుడు ఎమోరీ డగ్లస్, కవి అజా మోనెట్, కవి, రచయిత మొహమ్మద్ ఎల్-కుర్ద్, రాపర్‌లోకీ, పాత్రికేయుడు అబ్బీ మార్టిన్ ఉన్నారు.

అక్టోబర్ 7న చారిత్రాత్మకమైన పాలస్తీనా ప్రతిఘటన దాడి తరువాత, ఇజ్రాయెల్ గాజాపై మారణహోమ యుద్ధం చేస్తోంది. అక్టోబరు 17న, ఇజ్రాయెల్ బాప్టిస్ట్ ఆసుపత్రిపై బాంబు దాడి చేసింది , 500 మంది పాలస్తీనియన్లు, మొత్తం పౌరులు మరణించారు. ఇజ్రాయెల్ అధికారులు ఆసుపత్రి బాంబు దాడికి కొద్దిసేపటి ముందు తీవ్రమైన మారణహోమ ప్రకటనలను విడుదల చేశారు, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి చేసిన ట్వీట్‌తో సహా, పాలస్తీనియన్లను “అడవి చట్టం” ద్వారా నిర్వహించే “చీకటి పిల్లలు” అని పిలిచారు.

కాగా, వెనిజులా వంటి దేశాలు పాలస్తీనాకు సాయం అందిస్తున్నాయి. ముట్టడి చేయబడిన గాజా స్ట్రిప్‌కు 30 టన్నుల మానవతా సహాయాన్ని ప్రెసిడెంట్ నికోలస్ మదురో సమన్వయం చేశారు. ఇజ్రాయెల్ యొక్క ఎడతెగని దిగ్బంధనం, బాంబుదాడులు ఒక శీతలీకరణ లక్ష్యాన్ని వెల్లడిస్తున్నాయి-గాజాను భూమి యొక్క ముఖం నుండి తుడిచివేయడం. ఇది మారణహోమం, సాదా కఠోరమైనది, అని కళాకారుల ప్రకటన చదువుతుంది. సత్యం, మనస్సాక్షి ద్వారా మార్గనిర్దేశం చేయబడిన ప్రజలందరికీ ఇప్పుడు పిలుపు, అస్పష్టమైన నైతిక స్పష్టత, తిరుగులేని సూత్రంతో ప్రతిస్పందించడమే. హింస యొక్క నిజమైన మూలాన్ని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా మాత్రమే న్యాయం

# ఇజ్రాయెల్ చేరుకున్న రిషి సునక్



ఇజ్రాయెల్, పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ మధ్య తీవ్ర ఉద్రిక్తత మధ్య బ్రిటీష్ ప్రధాన మంత్రి రిషి సునక్ టెల్ అవీవ్‌లో అడుగు పెట్టారు. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అక్కడికి చేరుకున్నారు. ఆ తరవాత సునాక్ వెళ్లారు. ఇజ్రాయేల్ నేతలతో భేటీ అయిన సునాక్..ఆ తరవాత ప్రధాని బెంజిమన్ నెతన్యాహుతో సమావేశమవనున్నారు. ఈ భేటీపై చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్టు చెప్పారు సునాక్.

“ఇలాంటి సమయంలో ఇజ్రాయేల్‌కి అండగా నిలబడాలని అనుకుంటున్నాం. ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇజ్రాయేల్ ప్రధాని నెతన్యాహుతో పాటు అమెరికా అధ్యక్షుడి జో బైడెన్‌తో సమావేశం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఈ సమావేశాలు ఫలంవంతంగా సాగుతాయని విశ్వసిస్తున్నాను”

ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇజ్రాయేల్‌కి మద్దతునిస్తున్నారు రిషి సునాక్. పాలస్తీనా ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు, సెల్ఫ్ డిఫెన్స్ చేసుకునే హక్కు ఇజ్రాయేల్‌కి ఉందని తేల్చి చెప్పారు. ఇప్పటికే ఇజ్రాయేల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జాగ్‌తో భేటీ అయ్యారు రిషి. ఈ ఉగ్రదాడుల్లో చిక్కుకున్న బ్రిటీష్ పౌరులను సురక్షితంగా ఉంచడమే కాకుండా వాళ్లకు కావాల్సిన సాయం అందించినందుకు సునాక్ థాంక్స్ చెప్పారు. ఈ సంక్షోభ సమయంలో మానవతా సాయం అందించాల్సిన అవసరాన్ని గుర్తించామని వెల్లడించారు. హమాస్ ఉగ్రవాదుల చేతుల్లో చాలా మంది బందీలయ్యారు. బాధితుల కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఉగ్రవాదులు చిన్నారులనూ ఎత్తుకెళ్లారని, తల్లిదండ్రులకు ఇంతకన్నా నరకం మరోటి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు రిషి సునాక్.

బ్రిటన్‌లోని జూదులను రక్షించే బాధ్యత తమదే అని ఇప్పటికే స్పష్టం చేశారు సునాక్. దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టాలని చూడొద్దని హెచ్చరించారు. యూకేలో వాళ్ల పప్పులు ఉడకవని తేల్చిచెప్పారు. జూదులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బ్రిటన్‌లో పలు చోట్ల జూదులపై దాడులు జరిగాయి. ఇప్పటి వరకూ 105 ఘటనలు నమోదయ్యాయని లండన్ పోలీసులు వెల్లడించారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 12 మధ్యలోనే దాదాపు 75 ఘటనలు వెలుగులోకి వచ్చాయని వివరించారు. గతేడాది కూడా అక్కడక్కడా జూదులపై దాడులు జరిగాయి. అయితే..ఇజ్రాయేల్, హమాస్ మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి ఆ అలజడి ఇంకాస్త పెరిగింది. దాదాపు వారం రోజులుగా తరచూ ఏదో ఓ చోట ఈ తరహా ఘటనలు జరుగుతున్నాయి. పరిస్థితులు అదుపు తప్పక ముందే పోలీసులు అన్ని చోట్లా నిఘా పెట్టారు. హింసాత్మక ఘటనల్ని ఏ మాత్రం సహించమని ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది.

# డొనాల్డ్ ట్రంప్‌ను హెచ్చరించిన న్యాయమూర్తి



మోసం విచారణలో డొనాల్డ్ ట్రంప్‌ను న్యాయమూర్తి హెచ్చరించాడు. వాంగ్మూలం సందర్భంలో 'వ్యాఖ్యానించడం మానేయండి' అని ట్రంప్‌తో పాటు ఇతరులను న్యాయమూర్తి హెచ్చరించారు. ట్రంప్, నిరాశతో, తన చేతులను పైకి విసిరి, తన లాయర్లతో యానిమేషన్ సంభాషణలో నిమగ్నమైన తర్వాత, ఒక సాక్షి స్టాండ్‌లో అతనికి వ్యతిరేకంగా సాక్ష్యమివ్వడంతో ఈ సంఘటన సంభవించింది.

మాన్‌హాటన్ విచారణలో రెండవ రోజు వాంగ్మూలంలో, రియల్ ఎస్టేట్ అప్రైజర్ డౌగ్ లార్సన్ స్టాండ్‌లో ఉన్నప్పుడు ట్రంప్ తన లాయర్లతో యానిమేషన్ సంభాషణ చేసాడు. రాష్ట్ర న్యాయవాది కెవిన్ వాలెస్ న్యాయమూర్తి ఆర్థర్ ఎంగోరోన్‌కు ఆందోళనలను గురిచేశారు, సాక్షికి “ఉద్దేశాలు” వినిపించినందున, “సాక్షి వాంగ్మూలం సమయంలో వ్యాఖ్యానించడం ఆపమని” డిఫెన్స్‌ను అభ్యర్థించారు.

న్యాయమూర్తి ఎంగోరోన్ అప్పుడు అన్ని పక్షాలు తమ గొంతులను తగ్గించమని సలహా ఇచ్చిన, సాక్ష్యాన్ని ప్రభావితం చేయడానికి ఉద్దేశించినట్లయితే.

ఈ విచారణ ట్రంప్ రియల్ ఎస్టేట్ సామ్రాజ్యానికి, సంపన్నుల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రమాదం ఉంది. గత కొన్ని వారాలుగా, ట్రంప్, అతని కుటుంబం ఉద్దేశపూర్వకంగా ఆస్తి విలువలను పెంచారని నిరూపిస్తూ ప్రాసిక్యూటర్లు ఒక కేసును నిర్మిస్తున్నారు. అయితే, ట్రంప్ యొక్క రక్షణ వాల్యుయేషన్‌లు ఖచ్చితమైనవని, ఏవైనా వ్యత్యాసాలు ఇతరుల తప్పు అని వాదించారు. ది గార్డియన్ ప్రకారం, ఎస్టేట్ అప్రైజర్ డౌగ్ లార్సన్ సాక్ష్యమివ్వడంతో ట్రంప్ రెచ్చిపోయారు. అతని న్యాయవాది లాజారో ఫీల్డ్స్ లార్సన్‌ను నిజాయితీగా లేవని ఆరోపించాడు. లార్సన్ ఒక సమయంలో, ట్రంప్ యాజమాన్యంలోని వాల్ స్ట్రీట్ కార్యాలయ భవనం యొక్క అంచనా 2015 విలువను $114mn తగ్గించినట్లు నిర్ధారించడానికి ప్రయత్నించాడు. అయినప్పటికీ, లార్సన్ “విలువలు తప్పు కాదు-అది ఆ సమయంలో మాకు తెలుసు” అని సాక్ష్యమిచ్చాడు.

ట్రంప్ ఆర్థిక నివేదికలను రూపొందించడానికి ఉపయోగించే వాల్యుయేషన్ స్ప్రెడ్‌షీట్‌లలో తనను బయటి నిపుణుడిగా పేర్కొనడానికి ట్రంప్ ఆర్గనైజేషన్ మాజీ కంట్రోలర్ జెఫ్రీ మెక్‌కానీ తన అనుమతిని పొందలేదని లార్సన్ వాంగ్మూలం ఇచ్చారు. ట్రంప్ కంపెనీతో తాను ఎప్పుడూ సంప్రదించలేదని కూడా చెప్పారు. ఇది లార్సన్ అబద్ధం చెప్పిందని ట్రంప్ న్యాయవాది ఆరోపించింది, ఇది సాక్షిని బెదిరింపు ఆరోపణలతో సహా ప్రత్యర్థి పక్షాల మధ్య తీవ్ర ఘర్షణకు దారితీసింది.